News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :345 | ఖమ్మం | ఆదివారం జనవరి 25, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



విదేశీ ఒప్పందాలతో

## యువతకు కొత్త అవకాశాలు

దిల్లీ: ప్రపంచ దేశాలతో భారత్ కుదుర్చుకుంటున్న వాణిజ్య, వలస విధానాల ఒప్పందాలు కూడా దేశ యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో యువతీయువకులు భారత్‌లో ఉన్నారని, వారి ఉపాధి అవకాశాల కల్పనకు

- మిగతా 2లో...

ఫోన్ ట్యాపింగ్ చేయలేదనేందుకు
కేటీఆర్కు సిగ్గుండాలి



కేసీఆర్ కుటుంబంతో వచ్చి

# ప్రమాణం చేయాలె

**ఫోన్ ట్యాపింగ్ పై బీఆర్ఎస్ కు కేంద్ర మంత్రి బండి సవాల్**

**నా ఫోన్ కూడా టెర్రరిస్ట్ పేరుతో ట్యాపింగ్ చేశారు**

- సిట్ ఆఫీసర్లు మంచోళ్లు.. వాళ్లకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలె
- కేటీఆర్కు కారు రేస్, ఫోన్ ట్యాపింగ్ లొట్టపీస్ కేసులైనయ్
- మావోయిస్టుల జాబితాలో హీరోయిన్ల పేర్లు చేర్చిండ్రు
- ఇప్పుడు కేటీఆర్ పెద్ద సంసారి లెక్క మాట్లాడుతున్నడు
- మీడియాతో చిట్ చాట్ చేసిన కేంద్ర మంత్రి

మాజీ సీఎం కేసీఆర్.. తమ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరగలేదని కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దేవుడిపై ప్రమాణం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజ య్ సవాలు విసిరారు. ఇవాళ నాంపల్లిలోని పార్టీ కార్యాల యంలో ఆయన మీడి యాతో చిట్ చాట్ చేశారు. తాను ఇదివరకు చాలా సార్లు సవాలు విసిరినా స్వీకరించలేదన్నారు. ఇప్పుడైనా స్వీకరించాలని డిమాండ్ చేశారు. తన ఫోన్ కూడా టెర్రరిస్ట్ పేరుతో ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెప్ప దానికి కేటీఆర్ కు సిగ్గుండా లని ఫైర్ అయ్యారు. కేటీఆర్ ఎన్ని కుటుంబా లను, ఎంత మంది జీవితాలను నాశనం చేశారో గుర్తు చేసుకోవాలని అన్నారు. నిజాంఅరాచకా లను మర్చిపోయినా.. కేటీఆర్ అరా చకాలు మరువలేకపోతు న్నామని చెప్పారు. చిన్నా చితక చితక, ముసలి ముతక.. ఎవరిని వద లకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందని అన్నారు. సిరిసిల్ల కేంద్రంగానే ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. కేటీఆర్ ను వాంగ్మూలం కోసమే పిలిచామని ప్రభుత్వం అం టున్నదని, అంటే క్లీన్ చిట్ ఇచ్చినట్టేనా..? అని ప్రశ్నించారు. మంత్రుల మాటలు సిట్ అధికా రులను బుల్డోజ్ చేసేలా ఉన్నాయన్నారు. సిట్ అధికారులు మంచి వారని, వారికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని కోరారు. కేటీఆర్ కు కారు రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసు లొట్ట పీసు కేసుల అనిపిస్తుందే మోనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమను ఏమీ చేయదని కేసీఆర్ కుటుంబానికి నమ్మకం ఉందని ఆరోపించారు. తనను సిట్ విచారణకు పిలిచి అన్ని ఆధారాలను తనకు చూపించారని, తాను విచారణకు వెళ్లి ఆరు నెలలు అయ్యింద ని, ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేని అన్నారు. టీవీ సీరియల్ మాదిరిగా ఆర్నెల్ల నుంచి ఫోన్ ట్యాపింగ్ కేసును వాడుకుంటున్నా రని ఆరోపించారు. ఏదైనా స్కాం ఆరోపణలు రాగానే టాపిక్ డైవర్షన్ కోసం ఫోన్ ట్యాపింగ్ కేసును ఉపయోగిస్తున్నారని ఆరోపించారు.



ప్లాన్ ప్రకారమే సింగరేణిపై

## తప్పుడు రాతలు

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

- ఎవరికి లబ్ధి చేకూర్చడానికో ప్రజలకు తెలియాలన్న ఉప ముఖ్యమంత్రి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటనను స్వాగతిస్తున్నట్లు వెల్లడి
- రాబందుల నుంచి సింగరేణి ఆస్తులను కాపాడతానని ప్రకటన

ప్లాన్ ప్రకారమే కొందరు సింగరేణిపై తప్పుడు రాతలు రాస్తున్నారని అన్నారు డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క. సింగరేణి కార్మికుల్లో ఆత్మస్థైర్యం దెబ్బతినేలా ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కొంత మంది రాతలతో రాష్ట్రానికి, సింగరేణికి నష్టం చేస్తున్నారని అన్నారు. శనివారం (జనవరి 24) ప్రజాభవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన భట్టీ.. కొంతమంది వ్యక్తులకు ఆస్తులు కట్టబెట్టడం కోసమే సింగరేణిపై తప్పుడు రాతలు రాస్తున్నారని మండిపడ్డారు.

- మిగతా 2లో...



అమెరికాను కప్పేసిన

## మంచు తుపాను

**10 వేలకు పైగా విమాన సర్వీసులు రద్దు**

డాలస్: అమెరికాను భారీ మంచు తుపాను తాకింది. టెక్సాస్ నుంచి వర్జీనియా వరకు దాదాపు 11 దక్షిణాది రాష్ట్రాల్లో భారీస్థాయిలో మంచు వర్షంతో పాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. టెక్సాస్, ఓక్లహామాపై పంజా విసురుతోన్న ఈ భీకర మంచు తుపాను కారణంగా పలు రాష్ట్రాల్లో విమాన సర్వీసులకు ఆటంకం కలిగింది. శనివారం 3,300, ఆదివారం దాదాపు 7 వేల విమాన సర్వీసులు

- మిగతా 2లో...

యువతకు ఉద్యోగాల కల్పనే

## ప్రధాని ధ్యేయం

**రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



దేశంలోని యువతకు అత్యధిక సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమే ప్రధాని నరేంద్ర మోదీ

- మిగతా 2లో...

నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో

## భారీ అగ్నిప్రమాదం

- సెల్లార్లో చిక్కుకున్న ఐదుగురు!
- పొగతీవ్రతతో సహాయక చర్యలకు ఆటంకం



హైదరాబాద్ నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఓ ఫర్నిచర్ దుకాణంలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. క్షణాల్లో భవనమంతా మంటలు వ్యాపించడంతో బయటకు రాలేక ఐదుగురు లోపలే చిక్కుకున్నారు. దట్టమైన పొగలు వ్యాపించటంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. ప్రమాదంపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని మంత్రి

- మిగతా 2లో...



## దిల్లీపై నిఘా కన్ను

- కలవరపెడుతున్న 1,000 పార్కింగ్ ప్రాంతాలు
- వదిలేసిన వాహనాల్ని తొలగించనున్న పోలీసులు
- పంజాబ్‌లో 2.5 కిలోల ఆర్డీఎక్స్ స్వాధీనం

**ఉగ్ర కుట్ర భగ్నం**

రిపబ్లిక్ డే వేడుకల్లో దాడులకు కుట్ర పన్నిన బబ్బర్‌ఖల్సా ఇంటర్నేషనల్ ముఠాను నిఘా అధికారులు, పోలీసులు పంజాబ్‌లో పట్టుకొన్నారు. ఐదుగురు ఉగ్రవాదులను అరెస్టు చేసి, వారి నుంచి 2.5 కిలోల ఆర్డీఎక్స్‌ను, భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. అమెరికా నుంచి నడిపిస్తున్న కొంతమంది ఆదేశాల మేరకు నిందితులు పలు ప్రాంతాల్లో దాడులకు కుట్రలు చేస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఉగ్రవాద ముఠాలు మరిన్ని దాడులకు కుట్రలు చేస్తుండడంతో దేశ రాజధాని దిల్లీ సహా ముఖ్యనగరాల్లో గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిపారు.

- మిగతా 2లో...




గోల్డెన్ డోమ్ వద్దంటే.. చైనా మిమ్మల్ని

## మింగేస్తుంది

**కెనడాకు ట్రంప్ వార్నింగ్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కెనడాపై విరుచుకుపడ్డారు. తాము నిర్మిస్తున్న గోల్డెన్ డోమ్ ను వ్యతిరేకిస్తే చైనా మింగేస్తుందని హెచ్చరించారు. తను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రక్షణ కవచాన్ని వ్యతిరేకిస్తూ కెనడా తప్పు చేస్తోందని.. దానికి మూల్యం చెల్లించుకుంటుందని ఘాటు విమర్శలు చేశారు. అమెరికాను కాదని చైనాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటే త్వరలోనే ఆ కమ్యూనిస్టు దేశం కెనడాను మింగేస్తుందని హెచ్చరించారు. గ్రీన్ లాండ్ మీదుగా మేము అత్యంత ప్రతిష్టాత్మకమైన భద్రతా కవచం నిర్మిస్తున్నాం. గోల్డెన్ డోమ్ కెనడాను కూడా కాపాడుతుంది. దీన్ని కాదని.. చైనాతో వ్యాపారం సంబంధం పెట్టుకుంటే అది మిమ్మల్ని మింగేస్తుంది.. అంటూ వార్నింగ్ ఇచ్చారు.

- మిగతా 2లో...

తప్పు చేయకపోతే ఎందుకు

## భయపడుతున్నారు?

**కేటీఆర్, హరీశ్‌లకు మంత్రి జూపల్లి ప్రశ్న**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అత్యంత దుర్మార్గమని, ఇతరుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగి చూడటం ఏ సంస్కృతి అని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. ప్రజల

- మిగతా 2లో...



# ప్లాన్ ప్రకారమే సింగరేణిపై తప్పుడు రాతలు

తప్పుడు రాతలతో సింగరేణి టెండర్లపై అనేక అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు డిప్యూటీ సీఎం భట్టీ. ఎవరి ప్రయోజనాల కోసమో తప్పుడు రాతలు రాస్తున్నారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రాబందుల నుంచి సింగరేణి ఆస్తులను కాపాడే బాధ్యత తమపై ఉందన్నారు. సింగరేణి 4 కోట్ల మందికి సంబంధించిన ఆస్తి అని అన్నారు. ఏ రాబందులు, ఏ గద్దలు, ఏ దోపిడీ దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలు వ స్తున్నట్లు అనిపిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. హరీశ్ రావు లేఖ రాయడం.. కిషన్ రెడ్డి ఎంక్వైరీ వేయిస్తామనటం మంచిదే అయ్యిందన్నారు. అందరి నిర్ణయాలను తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. సింగరేణిపై కిషన్ రెడ్డి పరిశీలిస్తేనే నిజాలు బయటపడతాయన్నారు. పెట్టుబడులు, కట్టుకథలతో విషపు రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. నిజాలు బ యటకు రావాలి.. వాస్తవాలు ప్రజలకు తెలియాలని ఆకాంక్షించారు. 2018లో కేంద్ర ప్రభుత్వం టెండర్ డాక్యుమెంట్ తయారు చేసినట్లు చెప్పిన భట్టీ.. సైట్ విజిట్ తప్పనిసరి అని కోలిండియా టెండర్ డాక్యుమెంట్ లోనే ఉందన్నారు. 2021 లో సెంట్రల్ మైనింగ్ కూడా సైట్ విజిట్ తప్పనిసరి అని చెప్పినట్లు గుర్తు చేశారు. టెండర్ డాక్యుమెంట్లు వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. పత్రికలు, నాయకులే కాదు.. సోషల్ మీడియాలో కూడా ఇష్టమొచ్చినట్లు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత డాక్యుమెంట్ల ఆధారంగానే సింగరేణి టెండర్లు పిలిచిందని.. నిజం ఇలా ఉంటే.. భట్టి విక్రమార్క చేసినట్టుగా కథనాన్ని వండి వార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఢిల్లీపై నిఘా కన్ను

ఢిల్లీ: గణతంత్ర వేడుకల నేపథ్యంలో ఉగ్రవాదులు విధ్వం స చర్యలకు పాల్పడవచ్చనే అనుమానాలతో బలగాలు ఢిల్లీలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశాయి. దాదాపు వెయ్యి పార్కింగ్ ప్రదేశాలపై అవి ప్రత్యేకంగా దృష్టిసా రించాయి. ఎవరూ తీసుకుపోని కార్లు అలాంటి ప్రదేశాల్లో కనిపిస్తే వాటిని తొలగిస్తున్నారు. ఎలాంటి పర్యవేక్షణలేని ఈ ప్రదేశాలతో ముప్పు తలెత్తే ప్రమాదం ఉందని, పలుచోట్ల సీసీటీవీ కెమెరాలూ పనిచేయడం లేదని అధికారులు చెబుతున్నారు. వీటిలో ఎక్కువ స్థలాలు మెట్రో స్టేషన్లకు సమీపంలో ఉన్నాయి. ఎవరూ తీసుకువెళ్లని వాహనాలను వెంటనే జప్తు చేయాలని జిల్లా విభాగాలకు పోలీసు శాఖ తెలిపింది. గతంలో ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడుకు వాడిన కారు అక్కడే కొన్నిగంటలపాటు నిలిపి ఉంచినట్లు తర్వాత బయటపడటంతో అలాంటివి జరగకుండా ఈసారి నిఘాను మరింత ముమ్మరం చేశారు. భద్రత కోసం 30 వేల మంది పోలీసులను, 70 కంపెనీల పారామిలిటరీ బలగాలను ఉపయోగిస్తున్నారు. కవాతులో పాల్గొనే దళాలు, విభాగాలు శనివారం పూర్తిస్థాయి కసరత్తు చేశాయి. దీనిలో 2,500 మంది కళాకారులూ పాలుపంచుకున్నారు. ఈ బృందంలో ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి, ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్ తదితరులు ఉన్నారు. విమాన విన్యాసాల అభ్యాసం కూడా పూర్తయింది. 150 ఏళ్ల వందేమాతరం అనే ఇతివృత్తంతో గంటన్నరసేపు కవాతు కొనసాగనుంది.

**పంజాబ్‌లో రైలు పట్టాలపై పేలుడు**

పంజాబ్‌లోని ఫతేగఢ్‌సాహిబ్ జిల్లాలోని సర్హిందలో సరకు రవాణా నడవాలో శుక్రవారం రాత్రి సంభవించిన పేలుడులో లోకోపైలట్ స్వల్పంగా గాయపడ్డారు. రైలింజిన్ దెబ్బతింది. దీనికి తామే పాల్పడినట్లు 'ఖలిస్థాన్ జిందాబాద్ ఫోర్స్' ప్రకటించుకుంది. ఇది ప్రారంభం మాత్రమేనని, ఖలిస్థాన్ కోసం పోరు కొనసాగుతుందని తెలిపింది. ప్రాణనష్టం నివారించడానికే ప్రయాణికుల రైళ్లలో కాకుండా గూడ్సురైలు మార్గంలో ఈ పని చేసినట్లు వెల్లడించింది.

# అమెరికాను కప్పేసిన మంచు తుపాను

- **మొదటి పేజి తరువాయి**

రద్దయినట్లు అధికారులు వెల్లడించారు. మంచు తుపాను కారణంగా అమెరికాలోని 20 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రభావితం కానున్నారని, అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని హెచ్చరికలు జారీచేశారు. వాతావరణ హెచ్చరికలతో అమెరికాలోని పలు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సస్, ఆర్కాన్సాస్, జార్జియా, మిసిసిపి సహా పలు రాష్ట్రాలు ఆత్యయిక పరిస్థితిని విధించాయి. మిసిసిపి, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట్రాల్లోనూ ప్రమాదకర స్థాయిలో చలి వాతావరణం ఉంటుందని అధికారులు వెల్లడించారు.

**ఎయిరిండియాపై ప్రభావం**

అమెరికాలో మంచు తుపాను కారణంగా ఈ నెల 25, 26 తేదీల్లో న్యూయార్క్, న్యూజెర్సీలకు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే విమాన సర్వీసులను రద్దుచేసినట్లు ఎయిరిండియా శనివారం ప్రకటించింది. ప్రయాణికులకు ఈ మేరకు అడ్వైజరీ జారీచేసింది. ముందస్తు టికెట్ కొనుగోలు చేసుకున్న వారికి తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొంది.

# గోల్డెన్ డోమ్ వద్దంటే.. చైనా మిమ్మల్ని మింగేస్తుంది

మిస్సైల్స్ దాడిని తిప్పికొట్టేలా గగన తలంలో ఏర్పాటు చేసే రక్షణ కవచమే గోల్డెన్ డోమ్. ఉత్తర అమెరికాను ఇది భద్రతాపరమైన గొడుగులా కాపాడుతుంది. డెన్మార్క్ భూభాగమైన గ్రీన్ లాండ్ మీదుగా గోల్డెన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. బాలిస్టిక్, హైపర్ సోనిక్ మిసైళ్లతో పాటు ఇతర అధునాతన మిస్సైల్ దాడుల నుంచి దేశాన్ని రక్షించేందుకు, తిప్పి కొట్టేందుకు ఈ రక్షణ కవచం ఉపయోగపడుతుంది. తాము నిర్మించబోయే రక్షణ కవచం కెనాడాను కూడా కాపాడుతుందని.. ఈ విషయంలో కెనడా ప్రధాని మార్క్ కార్నీ తమకు రుణపడి ఉండాలని అన్నారు ట్రంప్. వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో మాట్లాడుతూ.. కెనడాకు తాము ఎన్నో ఉచితాలు అందిస్తున్నాం. ఈ విషయంలో మాకు రుణపడి ఉండాలి.కానీ దానికి వ్యతిరేకంగా చైనాతో జట్టు కడుతూ పులినోట్లో తలకాయ పెట్టినట్లుగా వాళ్ల నిర్ణయం ఉందని విమర్శించారు.

**కెనడా–చైనా వాణిజ్య ఒప్పందం:**

చైనాతో వాణిజ్య ఒప్పందం చేసుకుంది కెనడా. తమ దేశ కంపెనీలకు 7 బిలియన్ డాలర్ల ఎగుమతికి అవకాశం ఇచ్చేలా ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు కెనడా పీఎం కార్నీ ప్రకటించారు. ఈ డీల్ ప్రకారం చైనా ఎలక్ట్రిక్ వెహికిల్స్ పై 100 శాతం టారిఫ్ లను తగ్గించింది. మొదటగా 49 వేల యూనిట్లను దిగుమతి చేసుకుంటుండగా.. ఆ తర్వాత 5 ఏళ్లలో 70 వేల యూనిట్లకు ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన కార్నీ.. చైనాతో వాణిజ్యం అమెరికాతో పోల్చితే నమ్మదగినదని పేర్కొన్నారు. అమెరికా తమ దేశ వస్తువులపై 35 శాతం, లోహాలపై 50 శాతం, ఆటో కంపెనీ ఉత్పత్తులపై25 శాతం టారిఫ్ లను విధిస్తోందని.. కానీ చైనాతో పరస్పర సహకార వాతావరణం ఉంటుందని అన్నారు.

# నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

- **మొదటి పేజి తరువాయి**

పొంగులేటి అధికారులను ఆదేశించారు. నాంపల్లి స్టేషన్‌రోడ్‌లోని హిందీ ప్రచార్‌సభ భవనం పక్కన సాయి విశ్వాస్ ఛాంబర్స్ ఐదంతస్తుల భవనంలో బచ్చాస్ ఫర్నిచర్ దుకాణం ఉంది. శుక్రవారం రాత్రి కంటైనర్‌లో చైనా నుంచి భారీగా ఫర్నిచర్ వచ్చింది. దాన్ని రెండు సెల్లార్లలో భద్రపరిచారు. దుకాణంలో సుమారు 22 మంది పనిచేస్తున్నారు. అక్కడ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న యాదయ్య, లక్ష్మి దంపతులు.. తమ ఇద్దరు పిల్లలు ప్రణీత్(11), అఖిల్(7)లతో కలసి సెల్లార్‌లో నివాసం ఉంటున్నారు.

శనివారం పిల్లలిద్దరూ పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండిపోయారు. పిల్లల్ని సెల్లార్‌లోనే ఆడుకోవాలని చెప్పి తల్లిదండ్రులు పనిమీద బయటకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భవనంలోని రెండు సెల్లార్లలో అగ్నిప్రమాదం సంభవించింది. పొగలు రావడం గమనించి సిబ్బంది బయటకు పరుగులు తీశారు. దుకాణంలో పనిచేస్తున్న సుభాన్‌పుర నివాసి మహ్మద్ ఇంతియాజ్(27), శాస్త్రిపురం ప్రాంతానికి చెందిన సయ్యద్ హబీబ్(40)లు.. సెల్లార్లో చిక్కుకున్న ప్రణీత్, అఖిల్, బీబీ(55) అనే వృద్ధురాలిని బయటకు తీసుకువచ్చేందుకు లోపలికి వెళ్లి.. తిరిగి రాలేదు. సెల్లార్‌లో మొత్తం ఆరుగురు ఉన్నారని అక్కడ పనిచేసే సిబ్బంది చెబుతున్నారు. మధ్యాహ్నం 1.15 గంటలకు యజమాని సతీష్ అగ్నిమాపకకేంద్రం, పోలీసు అధికారులకు సమాచారమిచ్చారు. 1.30 గంటలకు అగ్నిమాపకశాఖ సిబ్బంది రంగంలోకి దిగి.. దాదాపు గంటన్నర పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.

భవనంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు రెండు రోబో ఫైటర్లను పంపారు. పొగ దట్టంగా వ్యాపించడంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. భవనం లోపల, పైభాగంలో ఎవరూ చిక్కుకోలేదని నిర్ధారించారు. సెల్లార్‌లోకి వెళ్లేందుకు అక్కడ నిల్వచేసిన ఫర్నిచర్ అడ్డంకిగా మారింది. నగర సీపీ సజ్జనార్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఖైరతాబాద్ డీసీపీ శిల్పవల్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సమాచారం అందగానే అగ్నిమాపక, ఎన్డీఆర్ఎఫ్, పోలీసు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నట్లు సీపీ వివరించారు. మంటలు అదుపులోకి వచ్చినా పొగ తీవ్రత ఎక్కువగా ఉండటంతో సహాయక బృందాలు లోపలకు వెళ్లలేకపోతున్నాయని

చెప్పారు. భవనం లోపల నలుగురు చిక్కుకున్నట్లు భావిస్తున్నామన్నారు. ఇది పెద్ద ప్రమాదమని, అతికష్టం మీద మంటలను అదుపులోకి తెచ్చామని అగ్నిమాపకశాఖ డీజీ విక్రమ్‌సింగ్‌మాన్ అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లలో ఫర్నిచర్ నిల్వ చేశారన్నారు.ఫర్నిచర్ దుకాణం సెల్లార్లో చిక్కుకున్న చిన్నారులు ప్రణీత్, అఖిల్, ఇంతియాజ్, హబీబ్

**వేగంగా చర్యలు చేపట్టాలి: పొంగులేటి**

ఫర్నిచర్ దుకాణంలో సంభవించిన అగ్ని ప్రమాదంపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని విపత్తుల నిర్వహణశాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్‌ను రెవెన్యూ, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులను వెంటనే ఆదుకోవాలన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. పోలీస్, అగ్నిమాపక అధికారుల సమన్వయంతో సహాయక చర్యలు వేగంగా చేపట్టాలని ఆదేశించారు.

## యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాని ధ్యేయం

- **మొదటి పేజి తరువాయి**

ధ్యేయమని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్ హైదరాబాద్ మెన్స్‌క్లబ్‌లో జరిగిన రోజ్‌గార్ మేళాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన 213 మంది యువతీ, యువకులకు కిషన్‌రెడ్డి, సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారులు నియామక పత్రాలు అందజేశారు.

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా హకీంపేటలోని జాతీయ పారిశ్రామిక భద్రతా శిక్షణ అకాడమీలో జరిగిన మరో మేళాలో 238 మందికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నియామక పత్రాలు అందించారు. చాంద్రాయణగుట్టలో జరిగిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి ప్రసంగిస్తూ.. ఈరోజు దేశవ్యాప్తంగా 45 కేంద్రాల్లో రోజ్‌గార్ మేళాలను నిర్వహించి 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం విశేషమన్నారు. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా 1.50 లక్షల స్టార్టప్ కంపెనీలతో కేంద్రం ఉద్యోగాలు కల్పిస్తోందన్నారు. 2030 నాటికి రక్షణ పరికరాల దిగుమతులు తగ్గించి దేశంలోనే తయారుచేసేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ ఇచ్చిన సందేశాన్ని భారీ తెరపై వీక్షించారు. సీఆర్‌పీఎఫ్ హైదరాబాద్ ఐజీ(మెడికల్) డాక్టర్ గణేశ్ చంద్ర పధీ, సీఆర్‌పీఎఫ్ హైదరాబాద్ డీఐజీపీ ఉదయభాస్కర్ బిల్లా తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు

- **మొదటి పేజి తరువాయి**

తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వెల్లడించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన 18వ రోజ్‌గార్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 61వేల మంది యువతకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ప్రారంభించి ప్రసంగించారు. 'అందుకున్న నియామకపత్రాలను దేశ నిర్మాణం కోసం అందిన ఆహ్వానపత్రాలుగా, సంకల్ప పత్రాలుగా యువత భావించాలి. మీరంతా తోటి ఉద్యోగులతో కలిసి దేశ రక్షణ, ఆరోగ్యం, విద్య, ఇంధన రంగాలను బలోపేతం చేయాలి. రాజ్యాంగానికి కట్టుబడి బాధ్యతలు నిర్వర్తించాలి. నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడమే మా సర్కారు లక్ష్యం. ఇందుకోసమే వివిధ రాష్ట్రాల్లో 40 ప్రాంతాల్లో రోజ్‌గార్ మేళాలను నిర్వహించాం' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**2 లక్షల స్టార్టప్‌లు.. 21 లక్షల ఉద్యోగాలు**

'భారత్‌లో స్టార్టప్‌లు చాలా బాగా పనిచేస్తున్నాయి. వాటివల్ల లక్షలమంది యువతకు ఉద్యోగావకాశాలు ఏర్పడ్డాయి. డిజిటల్ ఇండియా మిషన్ వల్ల భారత ఆర్థిక వ్యవస్థ కొత్త రూపాన్ని సంతరించుకుంది. దేశంలో దాదాపు 2 లక్షల రిజిస్టర్డ్ స్టార్టప్‌లున్నాయి. వీటిలో 21 లక్షల మందికిపైగా యువత పని చేస్తున్నారు' అని మోదీ చెప్పారు.

## తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు?

- **మొదటి పేజి తరువాయి**

గోప్యతను తుంగలో తొక్కిన భారాస ప్రభుత్వం.. వ్యవస్థలను భ్రష్టు పట్టించి, రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టడం దుర్మార్గమన్నారు. తప్పు చేయకపోతే కేటీఆర్, హరీశ్‌రావులు ఎందుకు భయపడుతున్నారన్నారు. శనివారం ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. "తప్పు చేసిన వారు ఎవరికైనా శిక్ష తప్పదు. చట్టం ముందు రాజకీయ నాయకులు అతీతులు కాదు. భాజపా, భారాస, కాంగ్రెస్‌లకు చెందిన వారిని కూడా సాక్షులుగా పిలుస్తున్నారు. కేవలం భారాస వారినే టార్గెట్ చేశారనడం అవాస్తవం. నా 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ప్రభుత్వాలను చూశాను. కానీ, ఫోన్ ట్యాపింగ్ వంటి నీచమైన రాజకీయాలను కేవలం కేసీఆర్ హయాంలోనే చూశాను. ప్రొఫెసర్ కోదండరాం వంటి వారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు భారాస రాజకీయ విలువలు ఏమయ్యాయి? కేవలం సాక్షిగా వచ్చి సమాచారం చెప్పాలని నోటీసు ఇస్తేనే కేటీఆర్ ఎందుకు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఏ విచారణకైనా సిద్ధమని ప్రగల్భాలు పలికిన కేటీఆర్.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో సంబంధం లేకపోతే ఎందుకు భయపడుతున్నారు" అని జూపల్లి ప్రశ్నించారు.

## నైనీ టెండర్లు రద్దు చేశారంటే కుంభకోణం జరిగినట్లే కదా..?

**ఉపముఖ్యమంత్రికి హరీశ్‌రావు ప్రశ్న**



: నైనీ టెండర్లు రద్దు చేశారంటే కుంభకోణం జరిగినట్లే కదా? అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తులపై విచారణను సిటింగ్ జడ్జి లేదా సీబీఐతో చేపట్టాలని, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపిస్తామంటే లేఖ రాయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. సింగరేణి బొగ్గు, సోలార్ టెండర్ల వ్యవహారంపై భట్టి విక్రమార్క నిర్వహించిన ప్రెస్‌మీట్‌పై శనివారం 'ఎక్స్'లో హరీశ్‌రావు స్పందించారు. 'బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని భట్టి సూటిగా చెప్పలేక విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మీ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగిందనేది నిజం. అందులో రేవంత్‌రెడ్డి బావమరిది ఉన్నదీ నిజం. ఏ కుంభకోణం జరగకపోతే నైనీ టెండర్లను ఎందుకు రద్దు చేశారో చెప్పాలి. శుక్రవారం మరో కుంభకోణం బయటపెట్టాం. సోలార్ పవర్ స్కాంపై ఒక్కమాట కూడా ప్రెస్‌మీట్‌లో మాట్లాడలేదు. నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్నిటెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు. సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనను భారాసపైకి నెట్టే ప్రయత్నం చేస్తే నిజాలు అబద్ధాలు అయిపోయి.. జరిగిన కుంభకోణాలు.. స్కీంలుగా మారిపోవు. సైట్ విజిట్ నిబంధనను 2018లోనే మొదలైందని భట్టి చెప్పారు. దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారు. ఇదే సైట్ విజిట్ విధానాన్ని సింగరేణిలోనూ అమలు చేశామని ఒప్పుకొన్నందుకు ధన్యవాదాలు' అని హరీశ్ అన్నారు.

# సి కె న్యూస్ దినపత్రిక క్యాలెండరు ఆవిష్కరణ.

● వలిగొండ ఎస్సై యుగేందర్ సమక్షంలో.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో సి కె న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన వలిగొండ ఎస్సై యుగేందర్.

మీడియాతో ఎస్ఐ యుగేందర్ సార్ మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా తెలియజేసే వార్తలు రాయాలని. నిజాని నిర్భయంగా రాసే పత్రిక సి కె న్యూస్ దినపత్రిక అని అన్నారు. ఏ పత్రిక అయినా ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ మంచి వార్తలు అందించాలని ప్రభుత్వాన్ని మేల్కొల్పే వార్తలు యువకులను మేలుకొల్పే వార్తలను ప్రతి వార్త పత్రికలలో ప్రచురించాలని మాట్లాడినారు.

సి కె న్యూస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపినారు క్యాలెండర్ ఆవిష్కరణలో భువనగిరి నియోజకవర్గం ఆర్సి ఇన్చార్జి బాలరాజు రిపోర్టర్ పాల్గొన్నారు



## వృథా అవుతున్న తాగునీరుడ చర్యలు ఎక్కడ?

● అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లపైకి తాగునీరు
● గార్లఒడ్డు గ్రామం పంచాయతీలో కొనసాగుతున్న వాటర్ లీకేజ్



సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జనవరి 24 2026:మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామపంచాయతీలో తాగునీటి పైప్‌లైన్ నుంచి జరుగుతున్న వాటర్ లీకేజ్ సమస్య ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. పైప్‌లైన్ లీకేజ్ కారణంగా తాగునీరు రోడ్లపైకి వచ్చి నిలిచిపోతుండటంతో గ్రామ వీధులు చెరువులను తలపిస్తున్నాయి. విలువైన తాగునీరు ఇలా వృథాగా వృథా అవుతుండటం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

గ్రామంలో పలు రోజులుగా ఈ లీకేజ్ కొనసాగుతున్నప్పటికీ సంబంధిత నీటి సరఫరా శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, మరోవైపు రోడ్లపైకి వృథాగా పారుతున్న తాగునీరు చూస్తూ ఆవేదన చెందుతున్నారు.

వాటర్ లీకేజ్ వల్ల రోడ్లు దెబ్బతింటుండటంతో పాటు, బురదగా మారి నడవడానికి కూడా ఇబ్బందికరంగా మారుతున్నాయి. ద్విచక్ర వాహనాలు జారిపడే ప్రమాదం ఉండటంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే మహిళలు ఈ నీళ్ల మధ్యగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

లీకేజ్ కారణంగా భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో తాగునీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశముందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ మరమ్మతులు ఆలస్యం కావడం వల్ల రోజుకు వేల లీటర్ల తాగునీరు వృథా అవుతోందని వారు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వాటర్ లీకేజ్‌ను సరిచేయాలని, పాడైన పైప్‌లైన్‌ను మార్చి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి, మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్, బరోసా



జనవరి 24 (సీ కే న్యూస్) చేగుంట/నిరుపేద కుటుంబానికి మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ అండ దండలు
చావు ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేసిన స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులు
మానవత్వపు చిరునామగా నిలుస్తున్న యువనేత
చేగుంట మండలం వ్యాప్తంగా అప్పన్న హస్తం
యువతకు ఆదర్శం రేపటి ఆశాకిరణం
మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో పారిశుద్ధ కార్మికుడు బాల్ నర్సయ్య తల్లి ఎర్ర సాలెవ్వ నిన్నటి రోజున చనిపోయిన విషయం తెలుసుకొని వచ్చి కుటుంబాన్ని పరామర్శించి తనకు తోచిన ఆర్థిక సహాయం గ్రామ ప్రజల ఆశీర్వాదంతో మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, దహన ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పాల్గొన్న వాళ్లు వార్డ్ మెంబర్ బిట్ల మహేష్ మాజీ వార్డ్ మెంబర్ జంగంపల్లికుమార్. ఆకుల స్వామి.ఎర్రదుర్గపతి తదితరులు పాల్గొన్నారు.

## సి కె న్యూస్ దినపత్రిక క్యాలెండరు ఆవిష్కరణ.

● వలిగొండ తహసిల్దారు సమక్షంలో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీసులో సి కె న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన వలిగొండ తహసిల్దారు దశరథ సార్ .

మీడియాతో ఎమ్మార్వో మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా తెలియజేసే వార్తలు రాయాలని. నిజాని నిర్భయంగా రాసే పత్రిక సి కె న్యూస్ దినపత్రిక అని అన్నారు. ఏ పత్రిక అయినా ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ మంచి వార్తలు అందించాలని, ప్రభుత్వాన్ని మేల్కొల్పే వార్తలు, యువకులను మేలుకొల్పే వార్తలను ప్రతి వార్త పత్రిక ప్రచురించాలని మాట్లాడినారు.
సి కె న్యూస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపినారు
క్యాలెండర్ ఆవిష్కరణలో సీకే న్యూస్ బోనగిరి నియోజకవర్గ ఇన్చార్జి రిపోర్టర్ జి బాలరాజు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సమక్షంలో సి కె న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో సి కె న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.

నిజాన్ని నిర్భయంగా తెలియజేసే వార్తలు రాయాలని. నిజాని నిర్భయంగా రాసే పత్రిక సి కె న్యూస్ దినపత్రిక అని అన్నారు. ఏ పత్రిక అయినా ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ మంచి వార్తలు అందించాలని ప్రభుత్వాన్ని మేల్కొల్పే వార్తలు యువకులను మేలుకొల్పే వార్తలను ప్రతి వార్త పత్రిక ప్రచురించాలని మాట్లాడినారు.
సి కె న్యూస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపినారు క్యాలెండర్ ఆవిష్కరణలో భువనగిరి నియోజకవర్గం ఆర్సి ఇన్చార్జి బాలరాజు రిపోర్టర్ పాల్గొన్నారు

## రాఘవపురం అంగన్వాడి కేంద్రంలో వి సి సి వి డే కార్యక్రమం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మన ఊరు... మన అంగన్వాడి...
చింతకాని మండలం రాఘవపురం గ్రామపంచాయతీలో అంగన్వాడీ కేంద్రంలో జుజజజు డే కార్యక్రమంలో భాగంగా కేంద్రం ఆవరణంలో మునగ మొక్కను నాటడం జరిగింది, అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటుచేసిన ఈసిసి ఈ డే ఉద్దేశించి మాట్లాడడం జరిగింది, ప్రతినెల ఒకరోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ప్రధానంగా పిల్లల చదువుపై పురోగతి, పిల్లలకి అందిస్తున్న భోజనం మెనూ వివరాలు వంటి విషయాలపై చర్చించడం జరుగుతుందని అంగన్వాడి కార్యకర్త సిహెచ్ కనకమ్మ తెలిపారు, ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రాంబాబు, సర్పంచ్ కాంపల్లి కోటమ్మ, ఉప సర్పంచ్ అబ్బూరి మహేష్, పంచాయతీ కార్యదర్శి సురేష్, గ్రామ మహిళలు దొబ్బల బేబీ,



సుజాత, వడ్డె కల్పన, నాగ సాయి అర్చన, సింగారపు సుధ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## బండి వెంకటేశ్వర్లు ను పరామర్శించిన మాజీ ఎంపీ నామ .



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం తిరుమలాపురం గ్రామ వాసి, మాజీ సర్పంచ్ బండి రామారావు తండ్రి బండి వెంకటేశ్వర్లు అనారోగ్య కారణంగా ఖమ్మం నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆసుపత్రికి వెళ్లి వెంకటేశ్వర్లును పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నామ వెంట బీఆర్ఎస్ మంకెన రమేష్, మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బండి వెంకటేశ్వర్లు ను ఆసుపత్రిలో పరామర్శించిన తిరుమలాపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం పరిధిలోని తిరుమలాపురం గ్రామ మాజీ సర్పంచ్ బండి రామారావు తండ్రి బండి వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంతో స్థానిక ఖమ్మంలో ప్రవేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నారు ఈ విషయం తెలిసిన వెంటనే తిరుమలాపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు వారిని పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని , వారు త్వరగా కోలుకోవాలని మెరుగైన వైద్యం అందించాలని హాస్పటల్ సిబ్బందితో కలిసి మాట్లాడారు ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బండి సైదులు,రేషన్ డీలర్



బండి యాకోబు,మేట్, మడిపల్లి రామకృష్ణ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు చాపల మడుగు పెద్దబ్బాయి, బండి తిరుపతిరావు, మరీదు మధు, మరీదు రామ్ లక్ష్మణ్, చింతల రామకృష్ణ, గోదా ప్రసాద్, గోదా వెంకన్న, సూర్నాకంటి నాగేశ్వరావు, మడిపల్లి మంగరావు, తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధికి మరో ముందడుగు

● సూర్య తండాలో సిసి రోడ్ పనులకు శ్రీకారం



సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జనవరి 24 2026:మండల పరిధిలోని సూర్య తండా గ్రామపంచాయతీలో గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన సిసి రోడ్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ధరావతు రామకోటి నాయక్, ఉప సర్పంచ్ బచ్చుల రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సారథ్యంలో సూర్య తండా గ్రామపంచాయతీ పరిధిలో మిగిలిన అన్ని గ్రావెల్ రోడ్లను దశలవారీగా సిసి రోడ్లుగా అభివృద్ధి చేసి, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

సిసి రోడ్ నిర్మాణం పూర్తయ్యే సరికి గ్రామ ప్రజలకు రాకపోకల సౌకర్యం మరింత మెరుగుపడి, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని, దీని ద్వారా గ్రామ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని వారు తెలిపారు.

గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తూ, పాలకవర్గానికి అండగా నిలుస్తున్న గ్రామ ప్రజలందరికీ ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ టి, జి ,ఎల్, ఏ, 711

క్యాలెండర్ ఆవిష్కరణ. డి, ఐ, ఈ, ఓ, గోపాల్.



సీకే న్యూస్ జనవరి 24 శనివారం హనుమకొండ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్: హనుమకొండ జిల్లా కమిటీ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఇంటర్మీడియట్ ఆర్, జె ,డి , ఎఫ్ ,ఏ, సి, హనుమకొండ జిల్లా డి ,ఐ ,ఈ ,ఓ ఏ గోపాల్ సార్ ఆవిష్కరించడమైనది. ఆయన మాట్లాడుతూ ఇంటర్ వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని, ఇంటర్ విద్యా బలోపేతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు వెంకట్ అధ్యక్షత వహించగా.

రాష్ట్ర ఇంటర్ విద్యా కో చైర్మన్ గంగారపు రమేష్ , వెంకట్ పాల్గొని మాట్లాడుతూ 2 వ వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చెయ్యాలని ఆ,ర్జె,డి , ఐ ,ఈవరంగల్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమములో
రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ ఆజం, జిల్లా ప్రధాన కార్యదర్శి,నాగేశ్వర్ వర్కింగ్ ప్రెసిడెంట్.చింతల శైలేందర్,
కోశాధికారి చిరంజీవి , ఆర్గనైజింగ్ సెక్రెటరీ ,కుమార్ ,
జాయింట్ కార్యదర్శి ప్రసాద్ , మహిళా కార్యదర్శి మంజుల, కవిత , సువర్ణ.. వసంత , రాణి అపరంజిని
జ్యోతి. సలహాదారుడు పోతరాజు రాజేందర్, సభ్యులు . రవీందర్ ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,కార్పోరేషన్ 14 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో 77 వ గణతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కర్సస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, భారత దేశం ప్రపంచ దేశాలన్నింటి కన్న అత్యుత్తమ రాజ్యాంగ కలిగి దేశం అని, ఎన్ని కులాలు, మతాలు బిన్న సంస్కృతులు కలిగిన ఉన్న మనమంతా ఒక్కటే, ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు ఇచ్చింది అని అలాంటి రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రాజ్యాంగం ఔన్నత్యాన్ని చాటి చెప్పే ప్రసంగాలు, దేశభక్తి గీతాలు అలరించాయి.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నసరత్, శిరీషా, విజయలక్ష్మీ, నాజీయా, నీలా, సరస్వతీ, అనితా, జేఫీషా, సల్మా, సుహాన తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా జిఎం .ఎం. షాలేం రాజు ఎంపిక

- 77వ గణతంత్ర దినోత్సవ సందర్భముగా కొత్తగూడెం ఏరియా..
- ఎంపిక అయిన ఏరియా ఉత్తమ అధికారి, ఉద్యోగి (సెంట్రల్ ప్రోగ్రాం గనుల వారిగా ఉత్తమ ఉద్యోగులు వీర.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 24,77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను (సెంట్రల్ ప్రోగ్రాం) కు ఏరియా ఉత్తమ అధికారి గా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. షాలేం రాజు ఎంపికగా ఉత్తమ ఉద్యోగి గా బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికె ఓసి ఎంపిక అయ్యారు. గనుల వారి ఉత్తమ ఉద్యోగులుగా 1) కాంపల్లి వాసు, వైండింగ్ ఇంజన్ ఆపరేటర్, పద్మావతిఖని, 2) వళ్ళాల సాంబ మూర్తి , కోల్ కట్టర్, పద్మావతిఖని, 3) ఎం. రామ కృష్ణ ప్రసాద్, ఈపి ఫిట్టర్ కమ్ మెకానిక్, వికె కోల్ మైన్స్, 4) చిల్లపల్లి. రామకృష్ణ, సర్వేయర్, వికె కోల్ మైన్స్ 5) కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కన్వేయర్ ఆపరేటర్,ఆర్.సి.హెచ్.పి ఎంపిక చేయడం జరిగింది. వీరికి 26 జనవరి 2026న రుద్రంపూర్ ప్రొ. జయశంకర్ స్టేడియం నందు ఉదయం 09.30గంటలకు జరుగు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం చేతుల మీదుగా సన్మానం జరుగును. అలాగే కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. షాలేం రాజుకి ఉత్తమ ఉద్యోగి గా బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికె ఓసి కి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డి. కృష్ణ భాస్కర్ ఐఎఎస్ చే సన్మానం జరుపబడును.

## మల్లు భట్టి విక్రమార్క పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు...

- మాల మహానాడు అల్లాడి పాల్ రాజు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,మల్లు భట్టి విక్రమార్క పై కొందరు కావాలని అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్రాజ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ జీవిత చరిత్రలో మచ్చ లేకుండా ప్రజా సేవకుడిగా అందరి మన్నన పొందుతున్నాడని ఒక దళితుడు ముఖ్యమంత్రి అయితే ఓర్వలేక ఉద్దేశపూర్వకంగా కావాలని బురద చల్లుతున్నారని ఆయన అన్నారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ప్రియ అనుచరుడిగా ఎనలేని ప్రజాసేవ చేసి అన్ని వర్గాలకు ప్రజా సంక్షేమాన్ని అందించిన ప్రజా నాయకుడిని కించపరచడం సరైనది కాదని ఆయన పేర్కొన్నారు. రాధాకృష్ణ దళితుల గురించి దళితుల శక్తి ఏమిటో తెలిసి కూడా అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# జాతీయ బాలికల దినోత్సవం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.పందిళ్లపల్లి పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉమెన్ ఎస్సై షాహిన జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జయం పాఠశాలకు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి బాలికలు అన్ని రంగాల్లో ముందు ఉంటే ఆ రాష్ట్రము ఆ ఫ్యామిలీలో అందరూ మంచి స్థాయిలో ఉంటారని తెలియజేశారు అదేవిధంగా ఇక్కడ బాలికలు ప్రదర్శించిన కరాటే ప్రోగ్రాం యోగ ప్రోగ్రాం డాన్స్ ప్రోగ్రాం కూడా చూసి పిల్లల్ని అభినందించారు సర్పంచ్ వత్సవాయి పద్మ పాల్గొన్నారు ఈ కార్యక్రమాలతో పాటు చదువులో కూడా ముందుండాలి మీ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సరిత కవిత



ని కూడా అభినందించారు అని తెలియజేస్తున్న పాఠశాల హెచ్ఎం దొండపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మనం తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన... ఎస్సై వీరేందర్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రజల పక్షాన నిలబడి,ప్రజల సమస్యలను, నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చే మనం తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ను శనివారం చింతకాని ఎస్ఐ వీరేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరేందర్ మాట్లాడుతూ మనం తెలుగు దినపత్రిక విలేకరి గా జొన్నలగడ్డ మల్లేశ్వరి మహిళ చింతకాని మండలం లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చేరవేస్తుందని

ప్రజల కు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న మల్లేశ్వరి ని స్థానిక ఎస్సై వీరేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్సై శ్రీను బాబు, కానిస్టేబుల్ శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డిపెల్లి దగ్గర కాలువ వెంటనే మరమ్మతులు చేపట్టాలి తూముషెటర్లు వెంటనే పునరుద్ధరించాలి.





వ్యవసాయ భూములకు నీరు అందే విధంగా ఎమ్మెల్యే స్పందించాలి .
బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.

సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 24.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ధర్మారెడ్డి దగ్గర కాల్వ మరమ్మతుల రిపేరు కొత్త తూము షటర్లు వేయుట కోసం అనుమతులు ఉన్న కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తి పనులు జాప్యం వలన ఇక్కడి గ్రామ రైతులు సంఘం, గోకారం, వర్కుడు పెళ్లి, ధర్మారెడ్డి పెళ్లి గ్రామస్తుల కు వ్యవసాయం చేసుకొనుటకు నీరు రని పరిస్థితి కరువైంది, ఇప్పటికైనా జిల్లా అధికారులు ఏడి, డిఈ, స్పందించి కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తి పనులు ఎందుకు ఆపినారు, ఎందుకు చెయ్యట్లేదు అనే విషయంపై అధికారులు తెలుసుకొని మాట్లాడాలని, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవ తీసుకోవాలని, ఇక్కడి నాలుగు గ్రామాల రైతులు ఆందోళనకు గురి అవుతున్నారని అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాలని రైతులకు భరోసా కల్పించాలని తక్షణమే కాంట్రాక్టు పనులు వేగవంతం చేసే విధంగా చర్య తీసుకోవాలని,

మీడియా ద్వారా బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ ఆవేదన వ్యక్తపరుస్తూ మాట్లాడినారు.

## మూడేళ్లుగా పూర్తి కాని నాగులవంచ బండి రేగు వాగు బ్రిడ్జి రైతే స్వయంగా గుంటలు పూడ్చిన ఘటన...

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని బండి రేగు వాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులు మూడేళ్లుగా పూర్తి కాకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జిపై ఏర్పడిన గుంటలు, అసమాన రహదారి కారణంగా వెళ్తున్న వాహనాలు తరచూ బంపర్లు గుద్దుకోవడం, జారి పడడం వంటి ప్రమాదాలు జరుగుతున్నాయి.



ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే రైతులు, గ్రామస్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్యను అధికారులు పట్టించుకోకపోవడంతో ఓ రైతు స్వయంగా పలుగు తీసుకుని వచ్చి బ్రిడ్జిపై ఉన్న గుంటలను పూడ్చి రహదారిని సరిచేసే ప్రయత్నం చేశాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

గ్రామస్థులు వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి, రహదారిని సురక్షితంగా మార్చాలని అధికారులను కోరుతున్నారు. ప్రమాదాలు జరిగేలోపే చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పది బల్లాలు వితరణ... కొల్లి సీతారావమ్మ జ్ఞాపకార్థం... కూతుర్లు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం రాఘవపురం గ్రామపంచాయతీ చెందిన కొల్లి సీతారామమ్మ ఇటీవల అకాల మరణం చెందారు ఆమె జ్ఞాపకార్థం ఆమె కూతుర్లు పది బల్లాలు ఇవ్వటం జరిగింది.. గ్రామ ప్రజలు ప్రధాన సెంటర్లో కూర్చునే విధంగా తల్లికి గుర్తుగా చేయించారు, వీటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా రోడ్ల వెంట వేపించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, కనపర్తి సత్యనారాయణ, కొల్లి రవికుమార్, కొల్లి బాబు, కొల్లి కొండయ్య, కొల్లి నరసింహారావు, గ్రామ ఉపసర్పంచ్ అబ్బూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## చదువుంటే వెలుగు ..లేకుంటే చీకటి

- బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారత రాణి




సీకే న్యూస్ జనవరి 24 2026:జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గొల్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ూ×ణ) సంస్థ ఆధ్వర్యంలో బాలిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారత రాణి మాట్లాడుతూ, బాలిక సాధికారతకు విద్యే మూలమని అన్నారు. ప్రతి బాలికకు సమాన హక్కులు, నాణ్యమైన విద్య, భద్రమైన భవిష్యత్తు కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బాలికలు చదవలేరు అనే భావనను సమాజం నుంచి తొలగించాలని, చదువు బాలికలకు ధైర్యం, బలం, ఆత్మవిశ్వాసం ఇస్తుందని పేర్కొన్నారు.

ూ×ణ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ, పిల్లలు సెల్ఫోన్ వినియోగాన్ని తగ్గించి పుస్తక పఠనానికి అలవాటు పడాలని సూచించారు. సెల్ఫోన్ వల్ల బాలికలు అనేక రకాల వేధింపులకు గురవుతున్నారని హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించి, 2030 నాటికి బాల్య వివాహాలు లేని సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమం అనంతరం బాలికలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా బాలికా దినోత్సవం

- బేటి బచావ్ భేటీ పడవో



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 24,పాల్వంచలో బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవరి శనివారం 24న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ పాల్వంచ గిరిజన బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శిశు సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి పిల్లలందరికీ స్వీట్లు తినిపించడం జరిగింది. 0 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు బాలిక హక్కులు, చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలోని పాఠశాలలు, కళాశాలల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు. జిల్లాలో బాలికలకు ఏ సమస్య రాకుండా చూసుకుంటాం అని ఏదైనా సమస్య ఉంటే 1098-టోల్ ఫ్రీ నెంబరు ద్వారా సమస్యలను పరిస్కరిస్తున్నట్టు తెలిపారు. కాల్స్ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటూ, బాల్య వివాహాలను నివారించడంలో అవగాహన కీలకమని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో పలు చోట్ల బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు వివరించారు. లింగ నిష్పత్తి మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, లింగ నిర్ధారణ చట్టాన్ని కఠినంగా వ్యవహస్తున్నాయి. బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా. సి డబ్ల్యు సి మెంబర్ సుమిత్ర,. జి సి డి ఓ కొత్త గూడెం,జీసీడీఓ పాల్వంచ, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ సంతోషి రూప స్టాఫ్ మౌనిక ప్రియాంక , డిసిపిఓ స్టాఫ్, కోఆర్డినేటర్, పాఠశాల సిబ్బంది. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారులి

## తిరుమలాపురం గ్రామంలో గోపాల మిత్ర పశు వైద్య శిబిరంని ప్రారంభించిన సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణలోని పలు పశువైద్యశాలల్లో సిబ్బంది, మందుల కొరతతో మూగజీవాలకు సరైన వైద్యం అందడం లేదు, దీనితో పశువులు రోగాల బారినపడి చనిపోతున్నాయి. పశుసంపద అభివృద్ధి కోసం గోపాల మిత్ర పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు వివరించారు,తమ పశువులకు ఎలాంటి జబ్బులు ఉన్న సిబ్బందికి తెలియజేయాలని పేర్కొన్నారు.

ఈ శిబిరంలో పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స, నట్టల నివారణ మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాముల నాయక్, గోపాలమిత్ర సూపర్వైజర్ రాగిణి, గోపాల మిత్ర పశువైద్య గ్రామీణ వైద్యుడు నాదెళ్ల శౌరి గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి, వార్డు సభ్యులు చాపల మడుగు మధు గోగుల నరసింహారావు, బండి సైదులు, మరీదు మధు, గోదా ప్రసాద్, గోదా వెంకన్న, సూర్నాకంటి శీను, కొమ్ము చంద్రావు, మడిపల్లినారాయణ, గోగుల నాగేశ్వరావు, మేట్ మడిపల్లి రామకృష్ణ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బాలాజీ హై స్కూల్ లో ఘనంగా నూతన అక్షరాభ్యాస కార్యక్రమం

- సరస్వతి దేవి ఫోటోకి పూలమాలవేసి అక్షరాభ్యాస కార్యక్రమం ప్రారంభించిన ప్రధాన ఉపాధ్యాయురాలు కెవి మృణాళిని





**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** జిహెచ్ఎంసి మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని బాలాజీ హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి కె.వి మృణాళిని ఆధ్వర్యంలో ఘనంగా నూతన అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ హైస్కూల్లో చదువుల తల్లి సరస్వతి దేవి ఫోటో కి ఘనంగా పూలమాల లేసి నూతనంగా చేరిన విద్యార్థులకు అక్షర అభ్యాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు కె.వి.మృణాళిని మాట్లాడుతూ అక్షరాభ్యాసం అనేది పిల్లల విద్యాభ్యాసానికి నాంది పలికే ఒక ముఖ్యమైన సాంప్రదాయ వేడుక అని నూతనంగా చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం నేర్పించారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నంత శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ పాల్గొని సరస్వతి దేవి పూజలో పాల్గొని నూతన అక్షరాభ్యాస కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ టి డి శ్రీనివాసన్, ప్రధాన ఉపాధ్యాయురాలు కె.వి మృణాళిని, జనరల్ సెక్రెటరీ టిడి స్వప్న, కరస్పాండెంట్ టి డి సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకారపు సత్యనారాయణ గారి హఠాత్తు మరణం

- పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ గారి నాన్నగారి అయిన. ఆకారపుసత్యనారాయణ గారి పార్థివ దేహాన్ని సందర్శించి. నివాళు లర్పించిన. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ వైస్ చైర్మన్ శ్రీ విట్టల్ నాయక్ గారు స్నేహశీలి మృదుస్వభావి స్నేహానికి ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శంగా నిలిచి అనంత లోకాలకు వెళ్ళిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తున్నాను అంటూ నివాళుర్పించిన విట్టల్ నాయక్ మరియు డైరెక్టర్ శ్రీ పూర్ణ యాదవ్, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీ టిల్లు యాదవ్,ఆకారపు అనిల్ కుమార్ గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నీ ఇంటి స్థలం కోసమే నా పోరాటం..

- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి
- ఇండ్ల జాగాల ఉద్యమం లో సంఘాలన్నీ కలిసి రావాలి
- గణతంత్ర వేడుక దినోత్సవ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు



**సి కె న్యూస్ ప్రతినిధి:** జర్నలిస్టుల ఇంటి జాగా సాధించే వరకు తమ ఉద్యమం ఆగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సన్నాహ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని అన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

జర్నలిస్టుల ఇంటి జాగాల విషయంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల కుటుంబాలకు భద్రత, గౌరవం కల్పించే వరకు టిడబ్ల్యూజేఎఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అదనపు సభ్యుల నియామకం చేపట్టారు.

అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, జనవరి 26 ఉదయం 7:45 గంటలకు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు


## యువత ఆన్లైన్ బెట్టింగ్లతో చెలగాటం

**కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు నర్ర రాజురెడ్డి**

**జనవరి 24 సీ కే న్యూస్ చేగుంట /** దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నర్ర రాజురెడ్డి మాట్లాడుతూ యువత చెడు మార్గాన్ని వీడి మంచి మార్గంలోకి రావాలని యువతను ఉద్దేశించి ఈ సందర్భంగా రాజు రెడ్డి మాట్లాడారు.

బెంగుళూర్ హైదరాబాద్ వంటి మహానగరాల్లో ఇంజనీరింగ్ కాలేజీల్లో డ్రగ్స్ పబ్బులలో మాత్రమే డ్రగ్స్ ను తీసుకునే ఉండేవారు కానీ కొందరు వ్యాపార వేత్తలు వారి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం మహానగరాలలో కొందరి విద్యార్థులకు అలవాటు చేసి అలవాటు లేని వ్యక్తులకు కూడా అలవాటున్న వ్యక్తుల చేత డ్రగ్స్ గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు లేని వ్యక్తులకు అలవాటు చేయించి నిరుద్యోగులను ఆసరాగా చేసుకుని పెద్దపెద్ద వ్యాపారవేత్తలు తమ వ్యాపార వృద్ధుని అభివృద్ధి చేసుకుంటున్నారని ఈ సందర్భంగా వ అన్నారు.

పట్టణ ప్రాంతంలోనే కాకుండా గ్రామీణ ప్రాంతంలో కూడా గంజాయి డ్రగ్స్ వంటి వ్యసనాన్ని గ్రామీణ ప్రాంతంలో యువకులకు విచ్చలవిడిగా గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడి కుటుంబాలకు దూరమవుతున్న యువతను ఉద్దేశించి గంజాయికి బానిస కావొద్దు కుటుంబానికి



దూరం కావొద్దు. మిమ్మల్ని నమ్ముకుని మీ కుటుంబ సభ్యులు ఉన్నారన్న ఆలోచన చేయండి మంచి మార్గాన్ని ఎంచుకోండి ఆన్లైన్ బెట్టింగ్ల ద్వారా యువకులు గేములు పైసలు పెట్టి చివరికి అప్పులపాలై కుటుంబాలకు దూరమవుతున్నారని ఆన్లైన్ బెట్టింగ్లకు పోవద్దన్నారు ఉన్నదాంట్లో సర్దుకపోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు నర్ర రాజు రెడ్డి అన్నారు

## భాదిత కుటుంబాన్ని భువనగిరి ఎమ్మెల్యే ఆదుకోవాలి




**పిఓడబ్ల్యూ(విముక్తి) రాష్ట్ర కన్వీనర్ పెర్క సునీత డిమాండ్**

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** ఐలపు పద్మ అధ్యక్షతన జరిగిన జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం పాల్గొన్న తుమ్మరాణి(టియుకెవి), సన్వాల సుచరిత (టియుజేఏసి), షేక్ షావలి(ఇఫ్టూ), బండకింది సింగరయ్య గౌడ్(భహుజన సత్త). 2026, జనవరి-13 న పెంచికల్ పహాడ్ గ్రామంలో లైంగిక దాడికి గురైన నాలుగేళ్ళ చిన్నారి భాదిత కుటుంబాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే అన్ని విధాల ఆదుకోవాలని జనవరి-24 జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ (విముక్తి)) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పెర్క సునీత డిమాండ్ చేశారు. తన నియోకవర్గంలో ఒక పసిపిల్ల పై జరిగిన అత్యాచారం, తీవ్ర హింస వలన ప్రాణాపాయ స్థితి నుండి భయటపడి 12 రోజులు కావస్తున్నా, కనీసం భువనగిరి స్థానిక ఎమ్మెల్యే ఇలాంటి అమానవీయమైన ఘటనపై స్పందించి, సంభందిత బాధిత కుటుంబాన్ని పరామర్శించక పోవడాన్ని బహుజన సత్త రాష్ట్ర అధ్యక్షుడు బండకింది సింగరయ్య గౌడ్ తీవ్రంగా తప్పు పట్టారు. ఇప్పటికైన అనిల్ కుమార్ రెడ్డి ఒక నియోజకవర్గ ప్రజా ప్రతినిధిగా తన సామాజిక బాధ్యత ను గుర్తించి, తగిన మానసిక ధైర్యాన్ని అందివ్వకపోతే ఇంతకంటే దుర్మార్గం, అమానుషం మరొకటి ఉండదని సునీత మండిపడ్డారు. 2026, జనవరి-24, శనివారం రోజు జవహర్ నగర్ జీహేచ్ఎంసి పరిధిలో గల వికలాంగుల కాలనీలో ఐలపు పద్మ అధ్యక్షతన జాతీయ బాలికా దినోత్సవం అవగాహన కార్యక్రమం జరిగింది. అత్యాచారాలు, లైంగిక హింసల పట్ల సమాజం తీవ్రమైన నేరంగా బావించక పోవడం వలనే బాలికలపై లైంగిక నేరాల దాడులు తీవ్రమయ్యాయని తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక(టియుకెవి) రాష్ట్ర కమిటీ సభ్యురాలు తుమ్మరాణి ఆవేదన చెందారు. ఎన్ని రక్షణ చట్టాలు ఉన్న భద్రతను కల్పించడంలో ప్రభుత్వ అదికారులు, పోలీసులు, తల్లిదండ్రులు పిల్లల సంరక్షణకు ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగులలో సరైన అవగాహన కల్పించక పోవడంతోపాటు సమాజంలో ఆడపిల్లల పట్ల నెలకొన్న వివక్షత, నిర్లక్ష్యంతో కూడిన చిన్నచూపు భావనను వదులులేక పోవడం వలనే, నేడు వారు అక్రమ రవణాలకు, దాడులకు అభద్రతకు గురౌతున్నారని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ(టియుజేఏసి) రాష్ట్ర కమిటీ సభ్యురాలు సన్వాల సుచరిత పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నేటి ఆధునిక సమాజంలో చిన్నారి నుంచి వృద్దుల వరకు ఎవరికి భద్రత లేకుండా పోయిందని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ) కన్వీనర్ షేక్ షావలి ఆందోళనను వ్యక్తం చేశారు. నిత్యం వార్త పత్రికలు, ఎలక్ట్రానిక్, శోషల్ మీడియాల్లో మానవత్వాన్ని మంటగలిపేలా ఆడబిడ్డలపై జరుగుతున్న అనేక దారుణ సంఘటనలు తీవ్ర మనోవేదనకు గురిచేశాయని అన్నారు. మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలు లైంగిక హింసకు పరాకాష్టగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం భవిషత్ తరాలకు, పిల్లల సర్వోన్నత అభివృద్ధికి ఉపయోగ పడాలికానీ, అందుకు విరుద్ధంగా లింగ వివక్షత, లైంగిక, గ్రుహహింస పెరగడానికి కారణం అవుతున్నాయని గుర్తుచేశారు. పాలకులు గత 18 సంవత్సరాలుగా జాతీయ బాలికా దినోత్సవం పేరిట ఎన్నో పథకాలు చేపట్టారని, అందులో బేటి బచావో, బేటి పడావో మాటున తిరిగి నాలువేల సంవత్సరాల వెనుకటి బానిస సమాజంలోకి స్త్రీలను, పిల్లలను నెట్టివేసే మనువాద పాలనలో పోషక ఆహార లోపం, రక్తహీనత లాంటి రుగ్మతలతో జీవించే హక్కును కూడ కోల్పుతున్నారని అన్నారు. దేశంలో మతతత్వ, కార్పొరేట్ విధానాలు సామాజిక, ఆర్థిక అసమానతలను పెంచి పోషిస్తున్న క్రమంలో పిల్లల మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోయిందని అన్నారు. ఆడబిడ్డలు ఆట వస్తువులుగా చూపే సంస్కృతిలో బాగంగా ఇటీవల ఒంటినిండా బట్టలు కట్టుకోకపోతే, మగాళ్ళు నిగ్రహం కోల్పోయి, అత్యాచారాలు కాక ఏం జరుగుతాయని ప్రవచన కారులు వ్యంగంగా చిత్రీకరించి మాట్లాడడం శోచనీయం అన్నారు. సినీ పరిశ్రమలోని ఇంకొకరు ప్రకృతి సహజ సిద్ధమైన స్త్రీ దేహంలోని అవయవాలను అవమాన పరిచేలా అహంకార పూరితమైన పురుష ఆధిక్యతతో సామాన్లు అని సంబోదించడాన్ని తీవ్రంగా ఎండగట్టారు. అప్పుడే పుట్టిన చిన్నారులపై ఏ బట్టలు కట్టుకుంటే? ఏ సామాన్లు కనబడితే నిగ్రహం కోల్పోయి లైంగిక దాడులకు పాల్పడ్డారో చెప్పగలరా అని నిలదీశారు.

ఇప్పటికైన సభ్య సమాజంలో మనిషిని మనిషిగా ఆడపిల్లను గౌరవంగా చూసే వ్యవస్థ నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతలో బాగంగా పాటుపడాలని షేక్ షావలి ఈ సందర్భంగా సూచించారు. ఈపై కార్యక్రమంలో కాలనీ ప్రసిడెంట్ సత్యనారాయణ చారి, బీసి నేత డి.నర్సన్న, మైసయ్య, యమునా గౌడ్ తదితరులు. పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో వీధిలైట్లు ఏర్పాటు


**దగ్గరుండి పర్యవేక్షిస్తున్న సర్పంచ్ ప్రభాకర్**



**తల్లాడ జనవరి 24, ( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్):-** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ప్రతిరోజు ఏదో ఒక వార్డులో స్వయంగా పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బందితో కలిసి ఆయా వార్డుల్లో సమస్యలను స్వయంగా ఆయనే అడిగి తెలుసుకుంటూ మరుసటి రోజు అవార్డుల్లోనే సిబ్బందితో కలిసి తిరుగుతూ సైడ్ డ్రైనేజ్ తీపిస్తూ,రోడ్లను శుభ్రం చేయిస్తూ,వృధాగా రోడ్లపై నిలిచిన నీటిని తొలగిస్తూ,వీధుల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే శనివారం బీసీ కాలనీలో విద్యుత్ వైర్లను సరి చేయించి వీధిలైట్లను ఏర్పాటు చేశారు.ఏ వీధిలో కూడా విద్యుత్ సరఫరా లోపం,అపరిశుభ్రత లోపాలు కనిపించకూడదని ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి ఆయన నిర్దేశించారు. అందరి సహకారంతో గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుదామని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు,పల్లె దవాఖాన డాక్టర్,పంచాయతీ గుమస్తా రమేష్,విద్యుత్ సిబ్బంది,మల్టీపర్పస్ వర్కర్లు,సంబంధిత ప్రాంత అంగన్వాడీ టీచర్,ఆశా కార్యకర్తలు,వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

## తల్లాడ నూతన ఎంపీడీవోగా ఏ శ్రీధర్ రాజు బాధ్యతలు స్వీకరణ .



**తల్లాడ జనవరి 24, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ...** తల్లాడ మండల నూతన ఎంపీడీవో గా ఏ శ్రీధర్ రాజు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు,ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది సహకారంతో మండలాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తానని. అందుకు నా శాయశక్తుల కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకునేందుకు ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, అధికారులతో పని చేయించుకోవడం తమ హక్కుగా భావించాలని . ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సూచించారు.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి......

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రతి మస్జిద్, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ
- రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్షించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -25**

ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో, ముస్లిం ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద ఎక్కడైనా డ్రైయినేజి, అప్రోచ్ రోడ్డు గుంతల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. మసీదుల వద్ద హైమాస్ లైట్, వీధి దీపాల పని తీరు పర్యవేక్షించాలని, మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. మసీదుల వద్ద వీధి కుక్కల బెడద ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మసీదు పరిసరాల ప్రాంతాల్లో కుక్కలకు, కోతులకు ఎట్టి పరిస్థితుల్లో ఆహారం పెట్టవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. షాపులు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రస్తాన్ లలో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుద్ధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి మసీదు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ముస్లిం ప్రతినిధులతో అదనపు కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, పోలీస్ సిఐ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వేగం కాదు జీవితం ముఖ్యం

- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత
- కస్తూర్బా బాలికల విద్యాలయంలో అవగాహన కార్యక్రమం



**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జనవరి 24 2026:**రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో చేపట్టిన "అరైవ్ అలైవ్2026" కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఏన్కూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై సంధ్య తెలిపారు.

ఈ సందర్భంగా ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినుల కోసం ఏన్కూర్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై సంధ్య మాట్లాడుతూ,విద్యార్థులు చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను తామే పాటించడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులను కూడా నియమాలు పాటించేలా ప్రేరేపించాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేసిన ఆమె, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం ఎంత ముఖ్యమో వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని హెచ్చరించారు. తప్పుదారి డ్రైవింగ్, అధిక వేగం, మొబైల్ ఫోన్ వాడకం వంటి అలవాట్లు ప్రాణాంతకమని తెలిపారు.పాదచారుల భద్రత, జీబ్రా క్రాసింగ్ వినియోగం, సిగ్నల్స్ పాటించడం వంటి అంశాలపై కూడా విద్యార్థినులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. విద్యార్థినులే రోడ్ సేఫ్టీకి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా పరిషత్ హైస్కూల్ ని సందర్శించిన నూతన వార్డ్ నెంబర్స్ &కాంగ్రెస్ నాయకులు...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో గల జిల్లాపరిషత్ హైస్కూల్ నీ నూతనంగా ఎన్నికైన( 5,8) వార్డ్ నెంబర్స్ గుండ్ల అనిల్ కుమార్, కాశిమాల కిరణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్ స్కూల్ కి వెళ్లి విద్యార్థుల తో, ఉపాధ్యాయులతో మాట్లాడడం జరిగింది, బోధనా పద్ధతులు, మధ్యాహ్నం భోజనం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, విద్య పై నిర్లక్ష్యం ఉండొద్దు, నేటి విద్యార్థులే రేపటి మేధావులు అని, విద్యాతోనే ఏదైనా సాధ్యం అని, సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులతో వివరంగా మాట్లాడారు, స్కూల్ కి సంబందించిన ఏమైనా సమస్యలు ఉంటే మా ధృష్టికి తీసుకొస్తే, మేము స్థానికశాసనసభ్యులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క సహకారంతో సమస్యలు పరిస్కారం చేస్తామని చెప్పారు, ముఖ్యంగా10వ తరగతి వారికి పరీక్షలు బాగా రాయాలని చెప్పారు.ఈకార్యక్రమంలో సేవదల్ అధ్యక్షులు సతీష్,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలి...

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు
- గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి- 25:**జిల్లాలో ఉన్న గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.

అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించారు.


అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బంగ్లాదేశ్ నుంచి జూట్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయని, రాబోయే రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు గన్ని బ్యాగుల ఇబ్బందులు రాకుండా మన రేషన్ షాపులు, గోడౌన్ నుంచి అందుబాటు లో ఉన్న స్టాక్ భద్రపర్చుకోవాలని అన్నారు.

ప్రతి రేషన్ షాపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత స్టాక్ సరఫరా చేశామో రికార్డు పరిశీలించి గన్ని బ్యాగులు సరిగ్గా ప్యాకింగ్ చేసి రవాణా చేయాలని అన్నారు. రవాణ సమయంలో సంబంధిత వాహానాలను ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

గన్ని బ్యాగుల రవాణా సమయంలో ఒక రూట్ లో చివరి రేషన్ షాపు నుంచి ముందు సేకరించాలని, ప్రతి రేషన్ షాపు నుంచి ఎం.ఎల్.ఎస్. పాయింట్ కు గన్ని బ్యాగులు తరలించాలని, అక్కడ రాత్రిపూట గన్ని బ్యాగుల స్టాక్ చోరి కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. వానాకాలం లో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేందుకు రవాణా కాంట్రాక్టర్లు బాగా పని చేశారని అదనపు కలెక్టర్ ప్రశంసించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, గోడౌన్ మేనేజర్ లు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి.....




అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -25:** ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ముస్లిం మైనార్టీ ప్రతినిధులతో కలిసి మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 7 మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని, వీటిలో 6 నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్య మైనారిటీలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మంలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివిన 38 మంది విద్యార్థులకు ఐఐటీ సీట్లు, 39 మంది ఎంబీబీఎస్, 11 మంది సీఏ, 14 మంది లా సెట్ క్రాక్ చేశారని తెలిపారు. మైనారిటీ జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మైనారిటీ విద్యా సంస్థలు ఏర్పాటు చేసిందని అన్నారు. మనం బాగుపడాలంటే చదువు చాలా కీలకమని అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ప్రభుత్వ ఉపాధిలో మహిళలు బాగా రాణిస్తున్నారని అన్నారు. ముస్లిం వర్గాలలో బాలికల విద్యను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలో సీట్లను పూర్తి స్థాయిలో భర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, సిఐ రామకృష్ణ, రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ ఎంజె అరుణకుమారి, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపల్ పోరు - కాంగ్రెస్‌లోకి వలసల జోరు!

**'చేరికల' జోరుతో కారు బేజారు.. 4వ వార్డులో గులాబీకి షాక్**



**సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం మున్సిపాలిటీ :** ఏదులాపురం మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతుండటంతో, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు హస్తం గూటికి క్యూ కడుతున్నారు. శనివారం 4వ వార్డులో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ వార్డులో పట్టున్న కీలక నేతలు అరెంపుల జ్యోతి, అరెంపుల బ్రహ్మం దంపతులు తమ అనుచరులతో కలిసి గులాబీ జెండాను విడనాడి హస్తం గూటికి చేరారు. తాజాగా అరెంపుల దంపతులతో పాటు మరో 15 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ వలసలే నిదర్శనమన్నారు. ఏదులాపురం అభివృద్ధి మంత్రి పొంగులేటితోనే సాధ్యమన్నారు.

# శిక్షణ తరగతులు పూర్తి చేసుకొన్న సర్పంచ్ పర్చ రామచంద్రరావు

**శిక్షణ అనంతరం పరిక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్ ప్రధానం**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నూతన సర్పంచులు 5వ రోజు శిక్షణ భాగంగా ఖమ్మంలో ఏర్పాటు చేసిన జిల్లా పంచాయతీ రాజ్ మౌలిక వనరుల కేంద్ర భవనము(ఖ్యా=జ) భవనములో చివరి రోజు శిక్షణ పూర్తి చేసిన సర్పంచులకు తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా సర్పంచులకు ధ్రువీకరణ పత్రము అందజేశారు.. సందర్భంగా

చిన్నమండవ గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు ఎగ్జామ్ లో ఉత్తీర్ణత సాధించినశీదుకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీరాజ్ సంస్థ ద్వారా సర్పంచ్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్ టీ. రాంబాబు. డివిజనల్ పంచాయతీ అధికారి కల్లూరు మండలం జి. విజయలక్ష్మి మండల పంచాయతీ ఆఫీసర్ కే. శ్రీదేవి .పరిపాలనా అధికారి,జిల్లా పంచాయతీ అధికారి రాజేశ్వర్ ఏనుకూర్ మండల పంచాయితీ అధికారి.జివి స్ నారాయణ. టి. కృష్ణ,టి.శాస్త్రి. ఎంపీడీవో చలపతి, పాల్గొన్నారు చింతకాని మరియు బోనకల్లు, ఎర్రుపాలెం, మధిర, రఘునాథపాలెం, కొనిజర్ల, వైరా, మండల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ పుట్టినరోజు వేడుకలు...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి**. చింతకాని ప్రధాన కేంద్రంలో చింతకాని గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ పుట్టినరోజు వేడుకలు చింతకాని గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమాన్ని మూడో వార్డు మెంబర్ కోలా ఉమారాణి ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు అందరూ కలిసి కేక్ కట్ చేసి చింతకాని సర్పంచ్ కిలారు మనోహరకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు టీడీపీ శ్రేణులు,చింతకాని గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# పొద్దుటూరు గ్రామంలో స్వేచ్ఛ భారత్ కార్యక్రమం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీ గుర్రం చిట్టి గారు ప్రొద్దుటూరు గ్రామ ఏడవ వార్డు మెంబర్ శ్రీ గొర్రె ముచ్చు జాను ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు గ్రామంలో ప్రొద్దుటూరు టు తూటికుంట్ల పోయే రోడ్లో రోడ్లు వెంబటి వీధుల వెంబటి సైడ్ కాలువలో లో ఉన్న మురుగునీటిని చెత్త చెదారం ముళ్ళకంపను తొలగించే పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి వెంటనే ఈ చెత్త చెదారాన్ని గ్రామంలో ఉన్న డంపింగ్ యార్డ్ కు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా తరలించడం జరుగుతుంది దీంతో గ్రామంలో ఉన్న వీధులన్నీ పరిశుభ్రంగా కళకళలాడుతున్నాయని గ్రామ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారుద

# ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ యూనిఫామ్ అందజేత

**ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ భూక్యా చిన్నయ్య**



**సి కె న్యూస్ ప్రతినిది:** రఘునాథ పాలెం మండలం లోని ఎం పి పీ ఎస్ కొర్లబోడు తండా పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భూక్యా స్వాతి అధ్యక్షతన విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ తో పాటు తండా గ్రామ పూర్వ విద్యార్థులు మరియు తల్లితండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతో స్పోర్ట్స్ యూనిఫామ్ మరియు నోట్ బుక్స్ ప్లేట్స్ దాతల సహాయంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి ఎస్ ఆర్ మూర్తి, గుర్రం కేశవరావు గ్రామ సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయక్ ,మరియు ఉప సర్పంచ్ బిమ్లా నాయక్, ఈర్లపూడి జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు భూక్యా పుల్ చంద్,గ్రామ కార్యదర్శి రూప దేవి , అంగన్వాడి టీచర్ రమా, దాతలు భూక్యా కృష్ణ, భూక్యా శంకర్ పాల్గొన్నారు.

# ఈ ఆహారాలు తింటే రోగనిరోధక శక్తి డబుల్

మన శరీరంలో రెండో మెదడు ఎక్కడ ఉంటుందో తెలుసా? అది మన పొట్ట. పొట్ట ఆరోగ్యంగా ఉంటేనే మన మూడ్ బాగుంటుంది. అన్ని పనులు సజావుగా చేయడానికి శరీరం కూడా సహకరిస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చివరికి చర్మం కూడా కాంతివంతంగా మెరుస్తుంది. కానీ ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ప్రతి ఒక్కరినీ వేధిస్తున్నాయి. వీటన్నింటికీ ప్రధాన కారణం మనం తీసుకునే ఆహారంలో ఒక ముఖ్యమైన అంశం తగ్గిపోవడమే. అదే 'ఫైబర్' (పీచు పదార్థం). ప్రముఖ గ్యాస్ట్రో స్పెషలిస్ట్ డాక్టర్ పాల్, మన వంటింట్లో దొరికే సాధారణ పదార్థాలతోనే పొట్టను ఎలా క్లీన్ చేసుకోవచ్చో వివరించారు. ఆయన సూచించిన ఆ ఐదు సూపర్ ఫుడ్స్ ఏంటి? ఫైబర్ అనేది జీర్ణవ్యవస్థకు ఒక క్లీనర్ లాగా పనిచేస్తుంది. ఇది మనం తిన్న ఆహారం సాఫీగా కదలడానికి సహాయపడటమే కాకుండా, మన పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని అందిస్తుంది. ఫైబర్ అందించడంలో వేయించిన శనగలు అగ్రస్థానంలో నిలుస్తాయి. ప్రతి 100 గ్రాముల శనగలలో సుమారు 17 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇందులో ఉండే ఇన్‌సోల్యూబుల్ ఫైబర్, ప్రోటీన్ మిమ్మల్ని ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంచుతాయి. వీటిని చిరుతిండిగా నేరుగా తీసుకోవచ్చు లేదా సలాడ్లలో కలుపుకోవచ్చు. మన ఇళ్లలో సాధారణంగా వాడే నల్ల మినుములలో ఒక కప్పుకు 16 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇందులో కరిగే, కరగని ఫైబర్స్ రెండూ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, మన పొట్టలోని మంచి బ్యాక్టీరియాను పోషిస్తాయి. పప్పు మఖానీ లేదా అన్నంలో కలిపి తీసుకోవడం వల్ల గుండెకు కూడా మేలు జరుగుతుంది. చియా విత్తనాలు ఇప్పుడు సూపర్ ఫుడ్‌గా ప్రాచుర్యం పొందాయి. కేవలం రెండు టేబుల్ స్పూన్ల చియా విత్తనాల్లో 10 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇవి పొట్టలోకి వెళ్ళగానే జెల్ లాగా మారి జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. బ్లడ్




షుగర్ లెవల్స్ స్థిరంగా ఉండటానికి కూడా ఇవి తోడ్పడతాయి. డాక్టర్ పాల్ వీటిని పెరుగుతో కలిపి తీసుకోవాలని సూచిస్తున్నారు. చూడటానికి చాలా చిన్నవిగా ఉన్నా, రాస్ప్‌బెర్రీస్ ఫైబర్ పవర్‌హౌస్‌లు. ఒక కప్పు రాస్ప్‌బెర్రీస్‌లో 8 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇవి మంచి బ్యాక్టీరియాకు మద్దతు ఇవ్వడమే కాకుండా, శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. వీటిని స్మూతీలలో లేదా ఓట్స్‌లో కలిపి తీసుకోవచ్చు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆరోగ్యాన్ని ఇచ్చే పండు జామ. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. మలబద్ధకంతో బాధపడేవారికి ఇది ఒక దివ్యౌషధంలా పనిచేస్తుంది. రోజూ

ఒక జామ పండు తినడం వల్ల జీర్ణవ్యవస్థ మొత్తం శుభ్రపడుతుంది. ఆరోగ్యకరమైన పొట్టే సంతోషకరమైన జీవితానికి ఆధారం. డాక్టర్ పాల్ సూచించిన ఈ ఐదు పదార్థాలను మీ రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల జీర్ణ సమస్యల నుండి శాశ్వత ఉపశమనం పొందవచ్చు. ఇవి కేవలం మీ పొట్టనే కాకుండా, మీ పూర్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

## ప్యాకేజీ ఫుడ్‌తో క్యాన్సర్ ముప్పు!



ఆధునిక జీవనశైలిలో మనకు సమయం దొరకడమే కష్టమవుతోంది. అందుకే త్వరగా తయారయ్యే ఇన్స్టంట్ ఫుడ్స్, ప్యాక్ చేసిన పానీయాలు, ఎక్కువ కాలం నిల్వ ఉండే ఆహార పదార్థాల వైపు అందరం మొగ్గు చూపుతున్నాం. కానీ మనం సౌకర్యవంతంగా భావిస్తున్న ఈ ఆహారమే మన ప్రాణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉందని మీకు తెలుసా?ఆహారం పాడవకుండా, ఎక్కువ కాలం తాజాగా ఉంచేందుకు కంపెనీలు వాడే కొన్ని కెమికల్స్.. నిశ్శబ్దంగా మన శరీరంలో క్యాన్సర్ కణాలను పెంచుతున్నాయని తాజా అంతర్జాతీయ పరిశోధనలో తేలింది. ముఖ్యంగా మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్, పురుషుల్లో వచ్చే ప్రోస్టేట్ క్యాన్సర్‌లకు ఈ నిల్వ కారకాలే ప్రధాన శత్రువులని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు ఆ ప్రమాదకరమైన ప్రిజర్వేటివ్స్ ఏంటి? ఫ్రాన్స్‌లోని 'యూనివర్సిటీ పారిస్ సిటీ' పరిశోధకులు సుమారు 1,05,260 మందిపై సుదీర్ఘ కాలం పాటు జరిపిన అధ్యయన ఫలితాలను 'ది బిఎమ్?జె (ఃఓఏ)' జర్నల్‌లో ప్రచురించారు. ప్యాక్ చేసిన ఆహారాల్లో వాడే 17 రకాల ప్రిజర్వేటివ్స్ గురించి వారు పరిశీలించగా, అందులో కొన్ని సాధారణ కెమికల్స్ క్యాన్సర్ రిస్క్‌ను విపరీతంగా పెంచుతున్నట్లు గుర్తించారు. పొటాషియం సోర్బేట్: ఇది మొత్తం క్యాన్సర్ ముప్పును 14 శాతం, రొమ్ము క్యాన్సర్ ముప్పును 26 శాతం పెంచుతున్నట్లు తేలింది.సోడియం నైట్రైట్: మాంసం నిల్వ ఉంచేందుకు వాడే ఈ కెమికల్ వల్ల ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 32 శాతం ఎక్కువగా ఉంది.పొటాషియం నైట్రేట్: దీని వల్ల రొమ్ము క్యాన్సర్ ముప్పు 22 శాతం పెరుగుతోంది.సల్ఫైట్లు: ఆహారంలో వీటి పరిమాణం ఎక్కువైతే సాధారణ క్యాన్సర్ రిస్క్ 12 శాతం పెరుగుతుంది.అసిటేట్లు: ఇవి రొమ్ము క్యాన్సర్ ముప్పును 25 శాతం పెంచుతాయని పరిశోధనలో వెల్లడైంది. ఆహారం నిల్వ ఉండటానికి వాడే ఈ రసాయనాలు మన శరీరంలోని రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్ (వాపు)ను పెంచి, క్యాన్సర్ కణాలు వృద్ధి చెందడానికి అనువైన వాతావరణాన్ని కల్పిస్తాయి. సహజమైన యాంటీ ఆక్సిడెంట్ ప్రిజర్వేటివ్స్ పెద్దగా నష్టం చేయకపోయినా.. సోడియం ఎరిథోర్బేట్ వంటి కొన్ని రసాయనాలు మాత్రం అనారోగ్యానికి కారణమవుతున్నాయి.

## రాత్రి భోజనానికి ఏది ప్రయోజనకరం



రాత్రి పూట అన్నం తింటే బాగుంటుందా? లేదా రోటీ తింటే బాగుంటుందా? అనే ప్రశ్న తలెత్తుతుంటుంది. రాత్రి పూట ఈ రెండింటిలో ఏదీ తీసుకుంటే మంచిది? వీటి శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి? దీనిపై నిపుణులు కీలక విషయాలు వెల్లడించారు. రాత్రి భోజనంలో అన్నం తినాలా లేక రోటీ తినాలా అనేది తరచుగా ప్రజలను కలవరపెట్టే ప్రశ్న. నిపుణులు సమాధానం మీ జీవనశైలి, జీర్ణ సామర్థ్యం, ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని అంటున్నారు. రెండూ పోషకమైనవి. కానీ కొన్ని తేడాలు ఏ విందు ఎంపిక ఉత్తమమో నిర్ణయిస్తాయి. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రోటీ కంటే బియ్యం వేగంగా జీర్ణమవుతాయి. రాత్రిపూట జీర్ణశక్తి బలహీనంగా ఉంటుంది. అందుకే బియ్యం శరీరంపై ఎక్కువ ఒత్తిడిని కలిగించదు. తెల్ల బియ్యం తేలికగా ఉంటుంది. అలాగే కడుపు, ప్రేగులపై ఒత్తిడిని కలిగించదు. ఇది నిద్రకు కూడా సహాయపడుతుంది. కానీ జాగ్రత్తగా ఉండండి. వడ్డించే పరిమాణాలను అదుపులో ఉంచండి. ఎల్లప్పుడూ పప్పుధాన్యాలు, కూరగాయలను పక్కన పెట్టుకోండి. బ్రెడ్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా గోధుమ, జొన్న లేదా మల్టీగ్రెయిన్ పిండి అయితే. రాత్రిపూట రోటీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు, బరువును నియంత్రించుకోవాలనుకునే వారికి రోటీ మంచిదని నిపుణులు భావిస్తున్నారు. ఇక రోటీలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది. అన్నం త్వరగా జీర్ణమవుతుంది. అందుకే రాత్రిపూట ఆకలిగా ఉన్నవారికి 1-2 రోటీలు మంచి ఎంపిక. బియ్యంలో ఉండే ట్రిప్టోఫాన్ తేలికపాటి విశ్రాంతినిస్తుంది. అందువల్ల రాత్రిపూట తేలికపాటి భోజనాన్ని ఇష్టపడేవారు కొంచెం అన్నం తినవచ్చు. బరువు తగ్గాలనుకుంటున్నారా ? అయితే రాత్రిపూట రోటీ మంచిది. జీర్ణశక్తి బలహీనంగా ఉందా లేదా తేలికైన భోజనం కావాలనుకునేవారికి అన్నంమంచి ఎంపిక.నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రోటీ- అన్నం రెండూ రాత్రిపూట మంచివి. అది మీ ఆరోగ్యం, అవసరాన్ని బట్టి ఉంటుంది.

## ఆహారాలు కుక్కర్‌లో ఉడికించి తింటే.. కిడ్నీలు మటాష్! జాగ్రత్త మరీ..

వంట ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని కుక్కర్‌లో అన్ని రకాల ఆహారాలను వండటం సరైనది కాదు. అవును.. కుక్కర్‌లో కొన్ని ఆహార పదార్థాలను వండటం వల్ల వాటి పోషకాలు నాశనమవుతాయి. అలాంటి ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. దాదాపు ప్రతి ఇంట్లోనూ ప్రెషర్ కుక్కర్లు వాడుతారు. అన్నం వండటం నుంచి సాంబారు తయారీ వరకు త్వరగా వంట పూర్తి చేయడానికి, సమయం, గ్యాస్ ఆదా చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. కానీ వంట ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని కుక్కర్‌లో అన్ని రకాల ఆహారాలను వండటం సరైనది కాదు. అవును.. కుక్కర్‌లో కొన్ని ఆహార పదార్థాలను వండటం వల్ల వాటి పోషకాలు నాశనమవుతాయి. అలాంటి ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. అందువల్ల ఈ రకమైన ఆహారాలను ప్రెషర్ కుక్కర్‌లో వండకూడదు.సాధారణంగా చాలా మంది కుక్కర్‌లో బియ్యం వండుతారు. కానీ బియ్యాన్ని ఎప్పుడూ కుక్కర్‌లో వండకూడదు. ఎందుకంటే ఇలా కుక్కర్‌లో బియ్యం వండడం వల్ల ఆర్సెనిక్ అనే విష పదార్థం విడుదల అవుతుంది. ఇది మన ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఓపెన్ పాత్రలో మాత్రమే బియ్యం వండటం మంచిది. పాలకూర, మెంతులు, కొల్లార్డ్ ఆకుకూరలు వంటి ఆకుకూరలను ప్రెజర్ కుక్కర్‌లో ఉడికించడం వల్ల వాటి పోషకాలు నశించి, మూత్రపిండాల్లో రాళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి వాటిని సాధారణ పాన్‌లో తక్కువ వేడి మీద ఉడికించడం మంచిది. బీన్స్‌లో లెక్టిన్ అనే సహజంగా లభించే టాక్సిన్ ఉంటుంది. ఇది సరిగ్గా




ఉడికించకపోతే జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. ఫుడ్ పాయిజనింగ్‌కు కూడా కారణమవుతుంది. అలాగే, ప్రెషర్ కుకింగ్ బీన్స్‌లోని లెక్టిన్‌ను వేగంగా విచ్ఛిన్నం చేస్తుంది. ఇది జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి ఈ కూరగాయలను ప్రెజర్ కుక్కర్‌లో ఉడికించడం మంచిది కాదు. ప్రెషర్ కుక్కర్‌లో పాలు మరిగించడం వల్ల దాని సహజ నిర్మాణం మారి అది పెరుగులా మారుతుంది. తద్వారా దాని పోషక విలువలు తగ్గుతాయి. పాలు మరిగించడానికి స్టీల్ లేదా నాన్-స్టిక్ పాన్ ఉత్తమం. టమోటాలు, చింతపండు లేదా పుల్లని పదార్థాలను ప్రెషర్ కుక్కర్‌లో ఉడికించడం వల్ల అవి ఆమ్లంగా మారతాయి. ఇది శరీరానికి హానికరం. కాబట్టి వాటిని స్టీల్ లేదా మట్టి పాత్రలో ఉడికించడం మంచిది. బీన్స్, కొన్ని ధాన్యాలు సహజ విష పదార్థాలను కలిగి ఉంటాయి. వీటిని ప్రెజర్ కుక్కర్‌లో పూర్తిగా తొలగించలేం. కాబట్టి, వాటిని రాత్రంతా నానబెట్టి ఆపై తక్కువ వేడి మీద ఓపెన్ పాత్రలో ఉడికించడం ఆరోగ్యకరమైనది.

## మటన్‌లోని ఈ పార్ట్ తింటే ఇక తిరుగుండదంతే



మేక మెదడు (మటన్ బ్రెయిన్) కూర బలహీనంగా ఉన్న పిల్లలకు, ఆపరేషన్ల నుండి కోలుకుంటున్న వారికి, కండరాల నిర్మాణానికి అద్భుతమైన పోషకాహారం. ఇందులో తక్కువ కార్బోహైడ్రేట్లు, ఎక్కువ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఐరన్, ప్రోటీన్ ఉంటాయి. రక్తం గడ్డకట్టకుండా చేసి, జ్ఞాపకశక్తిని పెంచుతుంది. నాన్ వెజ్ ప్రియులు మటన్ (మేక మాంసం) ను ఎంతో ఇష్టంగా తింటారు.. అయితే.. మేకలోని పలు భాగాలు.. ఎన్నో ప్రత్యేకతలను కలిగి ఉంటాయి.. ఒక్కో పార్ట్.. ఒక్కో ప్రయోజనాన్ని కలిగి ఉంటుంది.. మటన్ తిల్లి, తలకాయ, లివర్, పాయా అన్ని స్పెషలే.. అయితే.. మేక మెదడు కూడా ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తుంది.. మేక మెదడులో ప్రోటీన్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ః12, ఐరన్, భాస్వరం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి.. ఇవి మెదడు ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, రక్త ఉత్పత్తి, కండరాల బలానికి మేలు చేస్తాయి. కణాల మరమ్మత్తుకు సహాయపడటమే కాకుండా.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నాన్-వెజ్ ఆహారాన్ని ఇష్టపడేవారికి, ప్రత్యేకించి ఆరోగ్య ప్రయోజనాలను కోరుకునేవారికి మేక మెదడు కూర ఒక అద్భుతమైన ఎంపిక అని డైటీషియన్లు చెబుతున్నారు. ఈ వంటకం కేవలం రుచిని మాత్రమే కాకుండా, అనేక పోషక విలువలను కూడా అందిస్తుంది. ముఖ్యంగా, ఎదుగుతున్న పిల్లలకు, శారీరకంగా బలహీనంగా ఉన్నవారికి, ఇటీవల ఆపరేషన్ల నుండి లేదా గాయాల నుండి కోలుకుంటున్న వారికి, అలాగే కండరాల నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యాయామం చేసేవారికి ఈ కూర చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మేక మెదడులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. అయితే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఐరన్, ప్రోటీన్ వంటి ముఖ్యమైన పోషకాలు అధికంగా ఉంటాయి. ఈ పదార్థాలు శరీరానికి శక్తిని అందించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు ఆరోగ్యానికి, హృదయ ఆరోగ్యానికి ఎంతో అవసరం. ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. తద్వారా రక్తహీనతను నివారిస్తుంది. ప్రోటీన్ కండరాల మరమ్మత్తుకు, పెరుగుదలకు కీలకం. అంతేకాకుండా, మేక మెదడు రక్తం గడ్డకట్టకుండా చేసి, శరీరంలో రక్త ప్రవాహాన్ని సక్రమంగా నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని కూడా పెంచుతుంది. తద్వారా ఆక్సిజన్ రవాణాను మెరుగుపరుస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచే గుణాలు కూడా దీనిలో ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే కొలెస్ట్రాల్, కొవ్వు ఎక్కువగా ఉండటం వల్ల గుండె జబ్బులు ఉన్నవారు మితంగా తీసుకోవాలి. ఈ రుచికరమైన కూరను తయారుచేయడానికి, ముందుగా తాజా మేక మెదళ్లను పసుపు, ఉప్పు వేసిన నీటిలో 2-3 నిమిషాలు ఉడికించి, శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత, నూనెలో ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, కరివేపాకు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వేయించాలి. శుభ్రం చేసిన మెదళ్లను వేసి, పసుపు, ఉప్పు, కారం కలిపి నిదానంగా వేయించుకోవాలి. లవంగాలు, దాల్చినచెక్క, యాలకులు, మరాఠీ మొగ్గ, అనాస పువ్వు, జీలకర్ర, ధనియాలు, గసగసాలతో తయారుచేసిన మసాలా పేస్ట్‌ను వేసి, తగినంత నీళ్లు పోసి ఉడికించాలి. మెదళ్లు మెత్తబడిన తర్వాత ముక్కలుగా కట్ చేసి, మూతపెట్టి పది నిమిషాలు ఉడికించి, చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేస్తే సరిపోతుంది..

## డ్రాగన్ కంట్రీలో జనాభా సంక్షోభం గణనీయంగా తగ్గిన సంతానోత్పత్తి



డ్రాగన్ కంట్రీ చైనాలో వరుసగా నాలుగో సంవత్సరం జననాల రేటు గణనీయంగా తగ్గింది. ఫలితంగా ఇది అక్కడ జనాభా సంక్షోభానికి దారితీస్తుందన్న ఆందోళన మొదలైంది. ఒకప్పుడు జనాభాలో ప్రపంచంలో అన్ని దేశాలకంటే చైనా టాప్ లో ఉండేది. కానీ గతేడాది జులై1 జనాభా లెక్కల ప్రకారం.. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశాల లిస్టులో భారత్ ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. చైనా రెండోస్థానానికి పడిపోయింది. 2022లో చైనా మొదటి స్థానంలో ఉండగా.. మూడేళు ్లగా రెండోస్థానంలోనే కొనసాగుతోంది. 2024లో నమోదైన జనాభా సంఖ్యతో పోలిస్తే 2025లో జననాల సంఖ్య 17 శాతం తక్కువగా నమోదైందని అక్కడి గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది అక్కడ జననాల సంఖ్య 79.2 లక్షలుగా నమోదయింది. ఆసియా ఖండంలో ఉన్న ఇతర దేశాలతో పోలిస్తే.. చైనాలో సంతానోత్పత్తి రేటు రోజురోజుకూ తగ్గుతోందని, ఇది దేశంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని చైనా ఆర్థిక రంగ నిపుణులు చెప్తున్నారు. చైనాలో పిల్లల్ని కనేందుకు జంటలు వెనుకాడుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం.. అక్కడి ప్రజల జీవన ఖర్చులు పెరగడమే. పిల్లల పెంపకం చాలా ఎక్స్పెన్సివ్ కావడంతో కనకపోవడమే మంచిదని భావిస్తున్నారు. పిల్లలు పుట్టినప్పటి నుంచి 18 ఏళ్ల వరకూ చదువుకి, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు సరాసరి 76 వేల డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.69 లక్షలు ఖర్చవుతున్నట్లు ఒక అంచనా ఉంది. అందుకే పెళ్లిళ్లు చేసుకునేందుకు వెనుకాడుతున్నారు. పెళ్లయిన వాళ్లు పిల్లల్ని కనాలంటే ఖర్చు గురించి ఆలోచిస్తున్నారు. ఈ ఆలోచన ధోరణిని తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే కండ్రోమ్స్, గర్భనిరోధక మాత్రలపై 13 శాతం పన్ను విధించింది. నర్సరీ నుంచి కిండర్ గార్టెన్స్ వరకూ, వృద్ధుల సంరక్షణ, వికలాంగుల సేవలు, వివాహ సంబంధిత సేవలు.. వంటివాటిపై ఈ ఏడాది జనవరి 1 నుంచి పన్నును మినహాయించింది.

## ప్రజల్లో పెరుగుతున్న పొట్టతో దేశానికి తీవ్ర నష్టం తప్పదట?

మీరు ఆఫీసులో గంటల తరబడి కూర్చుంటున్నారా..? మీ బరువు పెరుగుతోందా..? చిన్న వయసులోనే షుగర్ వచ్చిందా..? అయితే అలర్ట్..! ఇది కేవలం మీ ఇంట్లో సమస్య కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకే ఒక పెద్ద ముప్పు! అదేంటని ఆశ్చర్యపోతున్నారా..? అసలు లావు వల్ల దేశానికి ఇంత నష్టమా? మనం తినే తిండికి, దేశం డెవలప్‌మెంట్‌కి లింక్ ఏంటి? ప్రపంచాన్ని ఇప్పుడు రెండు దెయ్యాలు పట్టి పీడిస్తున్నాయి. ఒకటి ఊబకాయం.. రెండు డయాబెటిస్! ఈ జబ్బుల వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాదీ ఏకంగా 5 కోట్ల 40 లక్షల మంది పనికి దూరమవుతున్నారు. అంటే ఒక రకంగా ఒక చిన్న దేశ జనాభా మాయమైపోతున్నట్టే! ఇదే స్పీడ్‌లో వెళ్తే.. 2035 నాటికి ప్రపంచంలో సగం మంది జనాభా.. అవును సగం మంది.. ఓవర్ వెయిట్‌తో బాధపడతారట. దీనివల్ల ప్రపంచానికి ఏటా 4 ట్రిలియన్ డాలర్ల నష్టం వస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ?ఇక మన భారతదేశ పరిస్థితి చూస్తే భయమేస్తుంది. డయాబెటిస్ వల్ల ఎక్కువ నష్టపోతున్న దేశాల్లో మనది రెండో స్థానం. మన దేశం మీద పడుతున్న భారం ఎంతో తెలుసా? 1.6 ట్రిలియన్ డాలర్లు! మన దగ్గర చాలామందికి చిన్న వయసులోనే షుగర్ రావడం, ఆఫీసులకు సెలవులు పెట్టడం, లేదా త్వరగా రిటైర్ అయిపోవడం వల్ల.. కంపెనీలకు, దేశానికి కోట్లలో నష్టం వస్తోంది. ?కానీ.. ఇప్పుడే మేల్కొంటే లాభం కూడా గట్టిగానే ఉంటుంది! ప్రజల ఆరోగ్యం మీద రూపాయి ఖర్చు పెడితే.. భవిష్యత్తులో అది వంద రెట్లు తిరిగి ఇస్తుంది. అందరూ ఫిట్‌గా ఉంటే 2050 నాటికి ప్రపంచ ఎకానమీకి 11 ట్రిలియన్ డాలర్లు అదనంగా వచ్చి చేరతాయట. ఇప్పటికే అమెరికాలో కొత్త రకం మందులు (ఉఒఖ-1) వాడి ఒబేసిటీని 2శాతం తగ్గించారు. మనం కూడా ఆ దిశగా వెళ్లాల్సిన టైం వచ్చింది. ఫైనల్‌గా చెప్పేది ఒక్కటే.. కంపెనీలు, గవర్నమెంట్లు.. జబ్బు వచ్చాక మందులకు డబ్బులు ఇవ్వడం కాదు.. అసలు జబ్బు రాకుండా ముందే జాగ్రత్త పడాలి. పోషకాహారం, రెగ్యులర్ చెకప్స్ ముఖ్యం. ఎందుకంటే.. వర్కర్ ఫిట్‌గా ఉంటేనే.. దేశం హిట్ అవుతుంది! ఇది మన ఆర్థిక నిపుణులు చెబుతున్న అంచనాలు.

## 30 ఏళ్ల తర్వాత అకస్మాత్తుగా బరువు ఎందుకు పెరుగుతారు

30 సంవత్సరాల వయస్సు తర్వాత.. చాలా మందికి అకస్మాత్తుగా బరువు పెరగడం.. అలాగే అలసట, నీరసం లాంటివి పెరుగుతాయి. దీనికి ప్రధాన కారణం అవసరమైన విటమిన్లు లేకపోవడం కావచ్చుంటున్నారు ఆరోగ్య నిపుణులు. 30 ఏళ్ల తర్వాత చాలా మంది పురుషులు, మహిళలు అకస్మాత్తుగా బరువు పెరగడం.. నిరంతరం అలసటను అనుభవిస్తారు. గతంలో సులభంగా ఉండే పనులు ఇప్పుడు శ్రమతో కూడుకున్నవిగా.. అలసిపోయేలా చేసేవిగా అనిపిస్తాయి. ప్రజలు తరచుగా వృద్ధాప్యం, పని ఒత్తిడి లేదా మారుతున్న దినచర్యలు దీనికి కారణమని చెబుతారు. అయితే, చాలా సందర్భాలలో, ముఖ్యమైన విటమిన్లు లేకపోవడం ప్రధాన కారణం కావచ్చు.. దీనిని తరచుగా నిర్లక్ష్యం చేస్తారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. శరీరానికి తగినంత విటమిన్లు అందనప్పుడు.. దాని ప్రభావాలు క్రమంగా కనిపిస్తాయి. బరువు పెరగడం, శక్తి లేకపోవడం, బద్ధకం దీనికి సంకేతాలు కావచ్చు. ఈ లక్షణాలు రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేయడం ప్రారంభిస్తాయి. కాబట్టి, ఈ మార్పులను తేలికగా తీసుకోవడం తెలివైనది కాదు. శరీరంలో ఏ విటమిన్ లోపాలు బరువు పెరగడానికి, అలసటకు దారితీస్తాయి..? ఇంతలో, విటమిన్ ః12 శరీరానికి శక్తిని అందించడంలో, ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ః12 లోపం శక్తి ఉత్పత్తి తగ్గడానికి దారితీస్తుంది.. అలసట, బలహీనత, కార్యాచరణ తగ్గడానికి దారితీస్తుంది. ఈ రెండు విటమిన్లలో దీర్ఘకాలిక లోపాలు బరువు నియంత్రణను కష్టతరం చేస్తాయి.. ఇంకా తీవ్ర అలసటకు దారితీస్తాయి. విటమిన్ డి లోపాన్ని అధిగమించడానికి, ప్రతిరోజూ కొంత సమయం ఎండలో గడపడం ప్రయోజనకరంగా ఉంటుంది. అదనంగా, మీ ఆహారంలో పాలు, పెరుగు, బలవర్ధకమైన ఆహారాలను చేర్చుకోండి. విటమిన్ బి 12 కోసం, పాలు, పెరుగు, జున్ను, పప్పుధాన్యాలు, ఆకుపచ్చ కూరగాయలు, చేపలు, చికెన్, గుడ్లు, బలవర్ధకమైన ఆహారాలను మీ ఆహారంలో చేర్చుకోండి. అవసరమైతే, వైద్యుడి సలహాతో సప్లిమెంట్లను తీసుకోవచ్చు.

# 'పుష్ప 3' కోసం స్పెషల్ ఆఫీస్!




'పుష్ప' ఫ్రాంచైజీ నుంచి 'పుష్ప : ది ర్యాంపేజ్' కోసం ప్రేక్షకుల్లో అప్పుడే ఆసక్తి మొదలైపోయింది. హీరో అల్లు అర్జున్-దర్శకుడు సుకుమార్ వేర్వేరు ప్రాజెక్ట్ లతో బిజీగా ఉన్నా? 'పుష్ప 3' మాత్రం నిరంతరం సోషల్ మీడియాలో చర్చకొస్తూనే ఉంది. ఆ సినిమా ఎప్పుడు మొదలు పెడతారు? ఎప్పుడు రిలీజ్ చేస్తారు? అన్న అంశాలపై రకరకాల గెస్సింగ్స్ తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ప్రాజెక్ట్ గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మూడవ భాగంలో పుష్పరాజ్ తన సామ్రాజ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి ఎలా విస్తరించాడు ? ప్రత్యర్థులపై అతని దండయాత్ర ఎలా సాగిందనేది ప్రధానాంశంగా ఉండబోతోందిట. బన్నీ పాత్ర 'పుష్ప' రెండు భాగాలను మించి రెట్టింపు ఎనర్జీతో సాగుతుందని వినిపిస్తోంది. అప్పుడే ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా మొదలైనట్లు సన్నిహిత వర్గాల సమాచారం. ఇప్పటికే హైదరాబాద్‌లో 'పుష్ప 3' కోసం ప్రత్యేకంగా ఒక ఆఫీస్‌ను ఏర్పాటు చేసారట. సుకుమార్ అండ్ టీమ్ ఆఫీస్ అడ్డాగా పని చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి సుకుమార్ రైటింగ్ టీమ్ స్పెషల్ గా వర్క్ చేస్తోందట. సుకుమార్ ఆదేశాల మేరకు లీడ్స్ వదిలిన పాయింట్స్ నుంచి స్టోరీ ని బిల్డ్ చేస్తున్నారట. చిత్తూరు జపాన్ కథని ఎలా తీర్చిదిద్దితే బాగుంటుంది అన్న ఐడియా పై స్టోరీ రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది.దీనికి సంబంధించి అవసరం మేర స్పాట్ కు వెళ్లడం..అవసరమైన సమాచారం సేకరించడం వంటివి వెంట వెంటనే జరుగుతున్నాయట. టీమ్ అంతా ఐక్యంగా పని చేయడం కోసమే సుకుమార్ మిగతా సినిమాలతో సంబంధం లేకుండా 'పుష్ప 3' కోసమే ప్రత్యేకంగా ఆఫీస్ తీసినట్లు తెలుస్తోంది. సుకుమార్ పుష్పని ఓ యూనివర్స్ గా మార్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఇప్పటికే కోలీవుడ్, టాలీవుడ్ లో యూనిర్స్ ట్రెండ్ కొనసాగుతోంది. అందులో 'పుష్ప' పాన్ ఇండియాలో 2400 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ప్రాజెక్ట్ .కాబట్టి యూనివర్స్ క్రియేట్ చేసినా ఆలోచించాల్సిన పనిలేదు. 'పుష్ప 3' హీరో బన్నీ నే. అందులో ఎలాంటి సందేహం లేదు. 2028లో ఈ ప్రాజెక్ట్ రిలీజ్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. ఒక వేళ యూనివర్స్ లోకి తీసుకొస్తే గనుక అక్కడ నుంచి హీరోలే మారే అవకాశం ఉంది. ప్రస్తుతం సుకుమార్ రామ్ చరణ్ తో తెరకెక్కించే సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. అటు బన్నీ అట్లీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. వీళ్లిద్దరు ఫ్రీ అవ్వడానికి ఎలా లేదన్నా ఏడాదిన్నర సమయం పడుతుంది.

## రూట్ మార్చుకుంటున్న తెలుగమ్మాయిలు..

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు అవకాశం ఇవ్వడం లేదంటూ ఎంతో కాలంగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న వార్త. కానీ నటనలో టాలెంట్ ఉంటే.. అది నిరూపించుకోగలిగితే కచ్చితంగా తెలుగమ్మాయిలకు అవకాశం ఇస్తారు అని వైష్ణవి చైతన్య, శివాని నాగారం లాంటి హీరోయిన్స్ ఎంతోమంది నిరూపించారు. ముఖ్యంగా వీరు తెలుగమ్మాయిలే కానీ తమ నటనతో అందరి దృష్టిని ఆకట్టుకొని మొదటి సినిమాతోనే మంచి పాపులారిటీ సొంతం చేసుకున్నారు. అంతేకాదు వరుస సినిమాలలో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్నారు కూడా.అయితే మరి కొంతమంది హీరోయిన్స్ తమ ఉనికిని చాటుకోవడానికి బిగ్ బాస్ హౌస్ కి వెళ్లి, ఆ తర్వాత సినిమాల్లోకి వస్తున్నారు. మరికొంతమంది క్యారెక్టర్ ఆర్టిస్టులు గానే కెరియర్ కొనసాగిస్తున్నారు.. అయితే ఇక్కడ మరి కొంతమంది మాత్రం ఏకంగా తండ్రి వయసుతో సమానంగా ఉన్న సెలబ్రిటీల పక్కన భార్యలుగా నటించి అభిమానుల ఆగ్రహానికి గురవుతున్నారు. అలాంటి వారిలో సిరి హనుమంతు, సోనియా సింగ్.. ప్రథమ స్థానంలో నిలిచారు. నిజానికి వీరిద్దరూ కూడా సోషల్ మీడియా ద్వారా భారీ పాపులారిటీ అందుకున్నారు.ముఖ్యంగా సిరి హనుమంతు విషయానికొస్తే. యూట్యూబ్ ఛానల్ ద్వారా భారీ పాపులారిటీ సొంతం చేసుకుని, ఆ తర్వాత బిగ్ బాస్ లోకి అడుగుపెట్టి మంచి పాపులారిటీ అందుకుంది. ఆ తర్వాతే ఈమెకు ఆఫర్లు కూడా బాగానే వచ్చాయి. అయితే ఇటీవల శర్వానంద్ నటించిన 'నారీ నారీ నడుమ మురారి' సినిమాలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్ర పోషించింది .ఈ పాత్ర ఈమెకు ఇమేజ్ అందించిందికానీ 30 ఏళ్ల ఈ తెలుగమ్మాయి 66 ఏళ్ల నరేష్ భార్యగా నటించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. కథకు డిమాండ్ ఉంది కాబట్టి అలాంటి పాత్ర చేసినా.. కానీ ఏకంగా తండ్రి వయసున్న వ్యక్తితో నటించడం అభిమానులు తట్టుకోలేకపోతున్నారు.దీనికి తోడు మరో యూట్యూబర్ , షార్ట్ ఫిలిం ఫేమ్ సోనియా సింగ్ ఇటీవల రవితేజ హీరోగా నటించిన' భర్త మహాశయులకు విజ్ఞప్తి' లో ఏకంగా 55 సంవత్సరాల వయసున్న సునీల్ సరసన నటించడం అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రస్తుతం ఈమె వయసు 26 సంవత్సరాల కావడం గమనార్హం. ముఖ్యంగా ఈ జంట సరదాగా సాగినా ఆడియన్స్ మాత్రం ఈ కాంబినేషన్ ను ఒప్పుకోవడం లేదు.

ఇకపోతే తెలుగమ్మాయిలకు హీరోయిన్గా అవకాశం ఇవ్వడం లేదు అని వార్తలు వస్తున్నా నేపథ్యంలో ఇలా క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలతోనే ఇమేజ్ దక్కించుకోవాలని చూస్తున్నారు. మరి వీరి ఆలోచనల మేరకైనా భవిష్యత్తులో వీరికి మరిన్ని అవకాశాలు వస్తాయా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరికొంతమంది పాత్ర డిమాండ్ చేస్తే వయసుతో సంబంధం లేదు అందుకే తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలో తమ ఉనికిని చాటుకోవడానికి డిమాండ్ ఉన్న పాత్రలో నటిస్తూ మరింత క్రేజ్ దక్కించుకుంటున్నారు అంటూ కామెంట్లు చేస్తున్నారు నెటిజన్స్. మరి చూద్దాం తెలుగు అమ్మాయిల ఆలోచనలలో భారీ మార్పు వచ్చింది.





రోజ్ సర్దానా ఆధునిక గ్లామర్‌ను నిశ్శబ్ద చక్కదనంతో పునర్నిర్వచించింది



# చైతూ ప్లాన్ మార్చారా? పవర్ స్టార్ డైరెక్టర్ తో నెక్స్ట్ నిజమేనా?

టాలీవుడ్ యంగ్ హీరో, యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం మిస్టిక్ థ్రిల్లర్ వృష కర్మ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ చిత్రం సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్ తో, విభిన్న కాన్సెప్ట్ తో రూపొందుతున్న ఆ సినిమా పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఎలాంటి హడావుడి లేకుండా షూటింగ్ జరుపుకుంటున్న ఆ మూవీ విడుదల తేదీ త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. అయితే తండేల్ మూవీతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాగచైతన్య మళ్లీ ఫామ్ లోకి వచ్చారు. ఆ విజయంతో ఇకపై కొత్త తరహా కథలు, విభిన్న ప్రయోగాలు చేయాలని నిర్ణయించుకున్నట్టు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అందుకే ఇప్పుడు వృషకర్మ సినిమాను ప్లాన్ చేశారని టాక్. ఆ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని మేకర్స్ గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇప్పుడు అసలు ఆసక్తికర విషయం ఏమిటంటే, చైతన్య 25వ సినిమా ఎవరితో అన్నదే. తొలుత ఆ ప్రాజెక్ట్ శివ నిర్వాణతో ఉంటుందని ప్రచారం జరిగింది. ఆ తర్వాత కొరటాల శివ పేరు కూడా వినిపించింది. కానీ ఆ రెండు కాంబినేషన్లు ఫైనల్ కాలేదు. తాజాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ చేస్తున్న దర్శకుడు హరీష్ శంకర్ తో చైతూ సినిమా చేయబోతున్నారనే వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే హరీష్ శంకర్ మాస్ పల్స్ తెలిసిన దర్శకుడిగా ఇప్పటికే మంచి పేరు సంపాదించారు. ఆయన గత చిత్రం మిస్టర్ బచ్చన్ ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా, మాస్ కథల్లో మంచి అనుభవం ఉంది. అందుకే ఇప్పుడు నాగచైతన్య కోసం పవర్ ఫుల్ మాస్ స్టోరీ సిద్ధం చేసినట్లు సమాచారం. సాధారణంగా

లవ్ స్టోరీలు, సాఫ్ట్ రోల్స్ తో గుర్తింపు పొందిన చైతన్య.. మాస్ డైరెక్టర్ తో జతకట్టడం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అదే సమయంలో ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ మార్చి చివరి లేదా ఏప్రిల్ ప్రారంభంలో విడుదలయ్యే అవకాశముందని టాక్. ఆ సినిమా తర్వాత హరీష్‌చైతన్య కాంబినేషన్ పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఇంతలో వృష కర్మ కూడా థియేటర్స్ లోకి రానుందని వినికిడి. ఏదేమైనా హరీష్, చైతన్య కాంబోలో భారీ మాస్ హిట్ వస్తుందని అక్కినేని అభిమానులు ఆశిస్తున్నారు.కాగా.. ఇప్పటికే కెరీర్ స్టార్టింగ్ లో కొన్ని మాస్ ప్రయత్నాలు చేసి ఫ్లాప్ ఎదుర్కొన్న నాగచైతన్యడ ఆ తర్వాత ప్రేమ కథలు, విభిన్న కథలతో విజయాలు సాధించారు. ఇప్పుడు మళ్లీ మాస్ వైపు అడుగులు వస్తున్నారా అనే ప్రశ్న అందరిలో ఆసక్తి కలిగిస్తోంది. మరి హరీష్- చైతూ కాంబినేషన్ నిజమవుతుందా? లేక మరో కొత్త సర్ప్రైజ్ రానుందా? అన్నది త్వరలో తేలనుంది.